RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 10 అక్టోబర్ 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:114

# ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై

## సీఎం ఎ.రేవంత్ రెడ్డి ఈ నెల 12 న మంత్రులతో ప్రత్యేక భేటీ



హైదరాబాద్ రాష్ట్రంలో ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ నెల 12వ తేదీన మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు.

ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కరువు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరింది. వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశంలో చర్చించే అవకాశముంది.

రాష్ట్రంలో ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ నెల 12వ తేదీన మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కరువు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరింది. వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశంలో చర్చించే అవకాశముంది.

# ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

**తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచస్థాయికి తీసుకెళ్లేలా సమ్మిట్**

**గ్లోబల్ సమ్మిట్‌పై అధికారులకు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు**

డిసెంబర్ 7, 8, 9 తేదీలలో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2.0 కు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలు సమన్వయంతో పనిచేసి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

మిగతా 2 లో



# నైపుణ్యాలే యువతకు బంగారు భవిష్యత్తుకు బాటలు

**ఉద్యోగం కోసం ప్రాంతీయ పరిమితులు వద్దు.. ఎక్కడ అవకాశం వచ్చినా అందిపుచ్చుకోండి: మంత్రి శ్రీధర్‌బాబు.**

**భూపాలపల్లిలో మెగా జాబ్‌మేళాకు 142కుపైగా కంపెనీలు..**

**రెండు గంటల్లోనే 600 మందికి ప్రాథమిక ఎంపిక.**

జయశంకర్ భూపాలపల్లి, యువత చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత వేతనాలతో కూడిన ఉద్యోగాలను సాధించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపు నిచ్చారు. అర్హతలతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు ఉంటే మెరుగైన ఉద్యోగాలు, పదోన్నతులు సాధించవచ్చని అన్నారు.బినిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో శుక్రవారం టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాబ్‌మేళాలో ఏర్పాటు చేసిన వివిధ కంపెనీల స్టాళ్లను పరిశీలించి, ఉద్యోగ నియామక ప్రక్రియను పరిశీలించారు.బిఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవతో నిర్వహించిన జాబ్‌మేళాలో 142కుపైగా కంపెనీలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రారంభంలో రూ.10 వేల నుంచి రూ.20 వేల వేతనంతో ఉద్యోగంలో చేరినా, అనుభవం, నైపుణ్యాలను పెంచుకుంటే భవిష్యత్‌లో రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు వేతనం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.బివ్యవసాయం, కూలీ పనులు,




చిన్న వ్యాపారాలు చేస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని, వారి కష్టాన్ని గుర్తించి యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాల కోసం ప్రాంతీయ పరిమితులు పెట్టుకోకుండా ఎక్కడ అవకాశం వచ్చినా అందిపుచ్చుకోవాలని, నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ కష్టపడి పనిచేస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని భరోసా ఇచ్చారు.బిపరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందించేందుకు ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతోందని మంత్రి తెలిపారు. కంపెనీల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించి మరింత మందికి ఉపాధి కల్పించేలా ప్రైవేటు సంస్థలతో సమన్వయం చేస్తున్నామని చెప్పారు.బి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసినట్లు మంత్రి తెలిపారు. గ్రూప్–1, 2, 3, 4 పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులకు అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ తదితర విద్యార్హతలు కలిగిన యువతకు ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జాబ్‌మేళాలు కీలకంగా నిలుస్తాయని అన్నారు.బిజాబ్‌మేళా ప్రారంభమైన రెండు గంటల్లోనే 600 మందికిపైగా యువత ప్రాథమికంగా ఎంపికైనట్లు మంత్రి వెల్లడించారు. కొన్ని కంపెనీలు ఒక్కొక్కటి 100 నుంచి 400 మందికిపైగా అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు.

# సీఈసీ రాజీనామాకు పట్టు.. రాష్ట్రపతికి విపక్షాల ఫిర్యాదు

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని విపక్షాల డిమాండ్**

**పార్లమెంట్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు రాహుల్ గాంధీ భారీ ర్యాలీ**

**13 కోట్ల ఓట్లను తిరిగి చేర్చాలని రాష్ట్రపతికి వినతిపత్రం**

**ఓటమిని జీర్ణించుకోలేకే విపక్షాల ఆరోపణలన్న బీజేపీ చీఫ్ నడ్డా**

**జంతర్ మంతర్ వద్ద నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రత**

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) పనితీరుపై ప్రతిపక్షాలు తమ పోరాటాన్ని తీవ్రతరం చేశాయి. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో 'ఇండియా' కూటమి ఎంపీలు, నాయకులు పార్లమెంట్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం 10 మంది సభ్యుల ప్రతినిధి బృందం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి వినతిపత్రం సమర్పించింది.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్నది తమ ప్రధాన డిమాండ్ అని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. దీనితో పాటు, వివాదాస్పదంగా మారిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని, ముసాయిదా జాబితాల నుంచి అన్యాయంగా తొలగించిన 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని వారు రాష్ట్రపతిని కోరారు. ఈ మేరకు 16 పార్టీలకు చెందిన నేతలు సంతకాలు చేసిన మెమొరాండంను ఆమెకు అందజేశారు.

ర్యాలీ సందర్భంగా విపక్ష నేతలు కర్తవ్య పథ్‌పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 'ఓట్ చోరీ' జరిగిందని, ఈసీ–బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. "జ్ఞానేశ్, ఇట్స్ డన్ బ్రో!" వంటి



ప్లకార్డులను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, "జ్ఞానేశ్ కుమార్ తీసుకున్న నిర్ణయాల వల్ల దేశంలో ఆందోళనకర వాతావరణం నెలకొంది. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్రపతిని కలిసి వాస్తవాలను వివరిస్తున్నాం" అని పేర్కొన్నారు. దేశంలో నెలకొన్న అక్రమ వ్యవస్థకు జ్ఞానేశ్ కుమార్ కవచంలా నిలుస్తున్నారని ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా విమర్శించారు.

మరోవైపు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా పోరాడి విద్యాశాఖ మంత్రి రాజీనామాకు కారణమైన 'కాక్రోచ్ జనతా పార్టీ', శనివారం జంతర్ మంతర్ వద్ద నిరసనకు పిలుపునిచ్చింది. దీంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. జంతర్ మంతర్ పరిసరాల్లో 4 కిలోమీటర్ల పరిధిలో వేలాది మంది పోలీసులను మోహరించడంతో పాటు, శుక్రవారం రాత్రి నుంచి 24 గంటల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది.

విపక్షాల ఆందోళనలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్రంగా స్పందించారు. వరుస ఓటములను జీర్ణించుకోలేకే ఇండియా కూటమి రాజ్యాంగబద్ధ వ్యవస్థలపై నిందలు వేస్తోందని ఆయన విమర్శించారు. "ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకున్న విశ్వాసానికి ఇటీవలి ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఆత్మపరిశీలన చేసుకోకుండా ఆరోపణలు చేయడం వారి రాజకీయ నైరాశ్యాన్ని బయటపెడుతోంది" అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

# తెలంగాణ ఆడపడుచులకు సీఎం రేవంత్ బతుకమ్మ శుభాకాంక్షలు

తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా రాష్ట్ర మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నుంచి ప్రారంభం కానున్న ఈ తొమ్మిది రోజుల పూల ఉత్సవాలను మహిళలందరూ ఆనందోత్సాహాల మధ్య, సంప్రదాయ పాటలు, నృత్యాలతో ఘనంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక సందేశాన్ని విడుదల చేశారు.

బతుకమ్మ పండుగ తెలంగాణ విశిష్ట సంస్కృతికి అద్దం పడుతుందని, ప్రకృతిని ఆరాధించే అత్యంత గొప్ప సంప్రదాయమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను పూజించడం తెలంగాణ జీవన విధానంలో ఒక భాగమని ఆయన పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు సాగే ఈ వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సామూహిక జీవన సౌందర్యాన్ని చాటిచెబుతాయని ఆయన కొనియాడారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తమ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ పండుగ నేడు తెలంగాణ ప్రజల జీవనశైలిలో ఒక అంతర్భాగంగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు.

ప్రజాబలం

10 అక్టోబర్ 2026 శనివారం

## ఎరుపు రంగులోకి భుగోళం.. సూపర్ డూపర్ ఎలినినో

పసిఫిక్ మహా సముద్రంలో ఏర్పడిన ఎల్ నినో క్రమంగా తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే దీని ప్రభావంతో భారత్ సహా దక్షిణాసియాలో నైరుతి రుతుపవనాల కాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యింది. అక్టోబరు నుంచి డిసెంబరు మధ్య ఇది మరింత తీవ్రస్థాయికి చేరుకుంటుందని ఇటీవల ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరించింది. తాజాగా, అంతర్జాతీయ వాతావరణ నిపుణులు ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ.. సూపర్ ఎల్ నినో దెబ్బకు భూగోళం మొత్తం ఎరుపుగా మారిపోయిందని మ్యాప్‌ను షేర్ చేశారు.గతంలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయికి చేరుకుంటోన్న ఎల్ నినో ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా వాతావరణ నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1950 తర్వాత నమోదుకాబోతున్న అత్యంత బలమైన వాతావరణ పరిణామాలలో ఇది ఒకటి కావచ్చని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న వాతావరణ మార్పుల తీవ్రతను ఈ ఎల్ నినో మరింత పెంచుతుందని ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించింది. పసిఫిక్ మహాసముద్రం అంతర్భాగంలో దాగివున్న అధిక ఉష్ణోగ్రతలను బయటకు విడుదల చేయడం వల్ల భూగోళంలో అత్యధిక భాగం అసాధారణమైన వేడిని ఎదుర్కొంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.రియాన్ మౌ అనే అంతర్జాతీయ వాతావరణ నిపుణుడు మొత్తం భూగోళానికి సంబంధించిన క్లైమేట్ మ్యాప్‌ను సోషల్ మీడియా వేదిక ఎక్స్ (ట్విట్టర్)లో పంచుకుంటూ... భూగోళం అంతా దాదాపుగా ఎరుపు రంగులోకి (తీవ్రమైన వేడికి సూచికగా) మారిపోయిందని పేర్కొన్నారు. “అమెరికా మినహా మిగిలిన ప్రపంచమంతటా ఉష్ణోగ్రతలను విపరీతంగా పెంచుతూ ఈ ఎల్ నినో శీతాకాలంలో కూడా తన ‘గరిష్ట ప్రతాపాన్ని’ చూపిస్తోంది” అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఎల్ నినో తీవ్రత వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగుతుందన్న చిటూ అంచనాతో ఆయన కూడా ఏకీభవించారు.మరో శాస్త్రవేత్త జీకే హాస్‌ఫాథర్ స్పందిస్తూ... “ఈ ఏడాది ఎల్ నినో రికార్డులను తిరగరాస్తూ కొత్త గరిష్టాలకు చేరుకుంటోంది.. నినో 3.4 ప్రాంతంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3.4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదయ్యాయి. ఇది ఇప్పటివరకు నమోదైన ఏ ఇతర ఎల్ నినో పరిణామం కంటే కూడా అత్యధికం” అని పేర్కొన్నారు. లియోన్ సిమన్స్ అనే మరో నిపుణుడు ఈ పరిణామాన్ని ‘సూపర్-డూపర్ ఎల్ నినో’ గా అభివర్ణించారు.ప్రపంచ వాతావరణ సంస్థ అంచనాల ప్రకారం.. 2026 చివరి నెలల్లో ప్రపంచంలోని ఎక్కువ భాగంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఎల్ నినో పుట్టకకు కేంద్రమైన మధ్య, తూర్పు ఉష్ణమండల పసిఫిక్ మహాసముద్రంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రికార్డు స్థాయిలో 3.7 డిగ్రీల సెల్సియస్ (6.7 డిగ్రీల ఫారెన్‌హీట్) ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు.సాధారణంగా ఎల్ నినో అనేది సహజంగా సంభవించే ‘ఎల్ నినో-సౌత్ ఐసోలేషన్’ చక్రంలో భాగమైన ఒక వేడి దశ. ఇది ప్రపంచ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రతి రెండు నుంచి ఏడేళ్లకు ఒకసారి సంభవించే ఈ వాతావరణ మార్పుల వల్ల ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరగడమే కాకుండా, వర్షపాత వ్యవస్థలు దెబ్బతింటాయి. దీనివల్ల కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరువు కాటకాలు, మరికొన్ని ప్రాంతాల్లో తుఫానులు, భారీ వర్షాలు సంభవిస్తాయి.ఈ అసాధారణ పరిస్థితుల వల్ల ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తీవ్రమైన ఈదురుగాలులు, తీరప్రాంత వరదలు, బీచ్ కోత ప్రమాదాలు చాలా ఎక్కువగా ఉంటాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. పరిస్థితి తీవ్రతను ముందే గ్రహించిన కాలిఫోర్నియా గవర్నర్ గెవిన్ న్యూసమ్, ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు, శీతాకాలపు ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా గత నెలలోనే రాష్ట్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.సమీప కాలంలో ద్రవ్యోల్బణంపై సరఫరా వైపు నుంచి ఒత్తిళ్లు కొనసాగొచ్చని ఆర్బీఐ తెలిపింది. బలహీనమైన నైరుతి రుతుపవనాలు, ఎల్ నినో పరిస్థితులు, అంతర్జాతీయ చమురు ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు దీనికి కారణమవుతాయని పేర్కొంది. చమురును మినహాయిస్తే ఆహార విభాగంలోని పలు కమోడిటీల ధరల్లో కూడా ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది. కోర్ ద్రవ్యోల్బణం పెరగడం, సీపీఐ బాస్కెట్‌లోని మరిన్ని వస్తువుల ధరలు పెరగడం చూస్తే ద్రవ్యోల్బణం ఒకటి రెండు వస్తువులకు పరిమితం కాకుండా విస్తృతంగా మారే తొలి సంకేతాలు కనిపిస్తున్నాయని ఆర్బీఐ తెలిపింది. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని 2026-27లో సీపీఐ ద్రవ్యోల్బణం 5.2 శాతంగా ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. రెండో త్రైమాసికంలో 4.9 శాతం, మూడో త్రైమాసికంలో 6.0 శాతం, నాలుగో త్రైమాసికంలో 5.7 శాతంగా ఉండొచ్చని తెలిపింది. 2027-28 తొలి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 5.6 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. దీనికి సంబంధించిన రిస్కులు కూడా ఇరువైపులా సమానంగా ఉన్నాయని పేర్కొంది. 2026-27 మొత్తం సంవత్సరానికి కోర్ ద్రవ్యోల్బణం 4.4 శాతంగా ఉంటుందని ఆర్బీఐ అంచనా వేసింది.అమెరికాలోని ఆరు రాష్ట్రాలు ఈ శీతాకాలంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం, భారీ హిమపాతాన్ని ఎదుర్కోనున్నాయి. కాలిఫోర్నియాతో పాటు నెవాడా, ఉతా, కొలరాడో, న్యూ మెక్సికో, అరిజోనా రాష్ట్రాలపై ఈ ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ రాష్ట్రాల్లోని పర్వత ప్రాంతాలు, ఎత్తైన ప్రదేశాల్లో సగటు కంటే చాలా ఎక్కువగా హిమపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.యూనివర్సిటీ ఆఫ్ చికాగోకు చెందిన క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ పరిశోధకులు గత నెలలో వెలువరించిన వివరాల ప్రకారం... ఈ ఏడాది వచ్చిన ఈ ‘సూపర్-ఎల్ నినో’ కారణంగా జూన్ నుంచి ఫిబ్రవరి 2027 మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 4,51,000 మందికి పైగా మరణించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్



మొదటి పేజీ తరువాయి

గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ కోసం ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన వార్ రూమ్‌ను శుక్రవారం ఆయన సందర్శించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. శాఖల మధ్య నిరంతర సమాచార మార్పిడి, సమన్వయం ఉండేలా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమ్మిట్ విజయవంతానికి ప్రతి శాఖ కృషి చేయాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించడం, అంతర్జాతీయంగా రాష్ట్ర ప్రతిష్ఠను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి ప్రతి అధికారి సమష్టి బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక, ప్లానింగ్ ముఖ్య కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖేలో తెలంగాణ బంధన్‌లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్

### ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో క్రీడలది కీలక పాత్ర -- ఎమ్మెల్యే గణేష్







హైదరాబాద్, అక్టోబర్ 9, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని విస్తరించేందుకు పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (SATG) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరంతర క్రీడా, ఫిట్‌నెస్ ఉద్యమం ‘ఖేలో తెలంగాణ బంధన్’ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ వాకింగ్, సైక్లింగ్‌తో పాటు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడా కార్యకలాపాల్లో పాల్గొని, ప్రజలు నిత్యం వ్యాయామం చేయడంతో పాటు క్రీడల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం లి‘ఖేలో తెలంగాణ బంధన్ ఫిట్‌నెస్ ఛాలెంజ్’లిలో భాగంగా తొమ్మిది మంది అధికారులకు ఫిట్‌నెస్ ఛాలెంజ్ విసిరారు.

ఈ ఛాలెంజ్‌లో భాగస్వాములు కావాలని

1)హైదరాబాద్ జిల్లా కలెక్టర్

2)మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్

3)డీసీపీ

4)ఏసీపి

5)సీఈఓ కంటోన్మెంట్ సికింద్రాబాద్

6)డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ సికింద్రాబాద్ కంటోన్మెంట్

7)ఆర్డీవో సికింద్రాబాద్

8 డి ఎం అండ్ హెచ్ ఓ హైదరాబాద్

9) డీఈవో హైదరాబాద్

తదితర అధికారులకు ఖేలో తెలంగాణ బందన్ ఛాలెంజ్ విసిరారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు.

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ, క్రీడా బడ్జెట్ పెంపుతో పాటు వివిధ క్రీడా కార్యక్రమాలు, పోటీల నిర్వహణకు చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే రోజువారీ జీవితంలో శారీరక వ్యాయామానికి సమయం కేటాయించాలని, వాకింగ్, సైక్లింగ్, యోగా లేదా తమకు ఆసక్తి ఉన్న ఏదైనా క్రీడలో నిత్యం పాల్గొనాలని సూచించారు. ప్రజలు మైదానాలకు తరలివచ్చి క్రీడా కార్యకలాపాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

‘జాగో తెలంగాణ -- భాగో తెలంగాణ -- ఖేలో తెలంగాణ’ నినాదంతో ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని, ఫిట్‌నెస్ ఛాలెంజ్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు చురుగ్గా పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే గణేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ అధికారి నందకిషోర్, SATG అధికారులు గోకుల్, కన్నం మధు, సురేష్ కాలేరు, జింఖానా గ్రౌండ్ సిబ్బంది, కోచ్‌లు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ పై బర్త్ డే సెలబ్రేషన్స్, కేక్ కటింగ్స్ వద్దు!

## అర్ధరాత్రి రోడ్లపైకొచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు సీపీ సజ్జనార్



హైదరాబాద్ ట్యాంక్ బండ్ తో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి వేళల్లో పుట్టినరోజు వేడుకలు, కేక్ కటింగ్లు చేయవద్దని నగర సీపీ సజ్జనార్ ప్రజలకు, విజ్ఞప్తి చేసారు.

సంతోషంగా జరుపుకోవాల్సిన పుట్టినరోజు వేడుకలు క్షణికావేశం, నిర్లక్ష్యం వల్ల కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తుండటం బాధాకరమని అన్నారు.

రెండు రోజుల క్రితం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్ బండ్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల చిన్నారి పుట్టినరోజు నాడే ఆ పాపతో పాటు కుటుంబసభ్యుడు దుర్మరణం చెందడం ఎంతో కలిచివేసింది. ప్రమాదం జరిగిన వెంటనే మా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ ప్రాణాలు నిలపలేకపోయాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ ముందస్తు చర్యలు చేపట్టేందుకు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ట్యాంక్ బండ్ పై ప్రమాద స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అక్కడ జరుగుతున్న ప్రమాదాలపై వివిధ ప్రభుత్వ విభాగాలలో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించామని అన్నారు.పుట్టినరోజు అనేది కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత వేడుక అని, దానిని ఇళ్ల వద్ద లేదా ఏదైనా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే జరుపుకోవాలని స్పష్టం చేస్తున్నాం. అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై జనసంచారం ఉండకపోవడంతో వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకొస్తుంటాయి. అలాంటి సమయంలో చిన్నపిల్లలను వెంటేసుకుని నడిరోడ్డుపైకి రావడం ఎంతమాత్రం వివేకం కాదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. అసలు ట్యాంక్ బండ్ పై ఇలాంటి వేడుకలు నిర్వహిం చడం నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధం. గతంలోనే జీహెచ్ఎంసీ దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మా పోలీసులు నిరంతరం పహారా కాస్తూ అక్కడికి వచ్చేవారిని పంపిస్తున్నప్పటికీ, అర్ధరాత్రి పూట మళ్లీ వచ్చి వేడుకలు చేసుకోవడం వల్లే ఇలాంటి విషాదాలు పునరావృతమవుతున్నాయి. కేవలం క్షణికానందం కోసం చేసే పొరపాట్ల వల్ల అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకోవద్దు. ఇకపై ఎవరూ కూడా అర్ధరాత్రి వేళల్లో ట్యాంక్ బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల వద్దకు వచ్చి సంబరాలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## బీఆర్ఎస్ ధర్నా రాజకీయ డ్రామా: అంజన్ కుమార్

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ధర్నా రాజకీయ డ్రామా అని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ విమర్శించారు. మేయర్ ఎన్నికల సమయంలో బీజేపీకి మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు ఈ అంశాలు ఎందుకు గుర్తుకొచ్చాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఉన్న చీకటి ఒప్పందాలను ప్రజలు గమనించాలని అన్నారు. రాబోయే బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో నగరంలో లైటింగ్, పారిశుధ్య ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను డిమాండ్ చేశారు.

# తల్లాడలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు నారా లోకేష్ కు ఆహ్వానం

## మంగళగిరిలోని ఉండవల్లి నివాసంలో లోకేష్‌ను కలిసిన టీడీపీ నాయకులు

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 9:**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ పట్టణంలో త్వరలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్న ఖమ్మం జిల్లా టీడీపీ నాయకులను ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ అభినందించారు.



తల్లాడ పట్టణంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించేందుకు శుక్రవారం ఖమ్మం జిల్లా టీడీపీ నాయకులు మంగళగిరిలోని ఉండవల్లిలో ఉన్న నారా లోకేష్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం వివరాలను ఆయనకు తెలియజేసి, కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ నాయకులతో మాట్లాడి, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్నందుకు వారిని అభినందించారు. నాయకులు అందించిన ఆహ్వానంపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు టీడీపీ నాయకులు తెలిపారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌పై తమకున్న అభిమానంతో తల్లాడ పట్టణంలో ఆయన విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటరీ హడాక్ కమిటీ సభ్యుడు కేతినేని హరీష్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కన్నేటి పృథ్వీ, వద్దూరి బాబు, మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు ధూపాటి భద్రరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాస రాజు, మండల నాయకులు దుగ్గినేని వెంకటేశ్వర్లు, కొమ్మినేని సత్యనారాయణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పసిడి పరుగు.. ఒక్కరోజే రూ.1,900 పెరిగిన బంగారం ధర

**పసిడి ధరలో భారీ పెరుగుదల.. తులంపై రూ. 1,900 జంప్**
**వెండి ధర కూడా పరుగులు.. కిలోపై రూ.4,500 వృద్ధి**
**అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ బలహీనపడటమే ప్రధాన కారణం**
**ఢిల్లీలో తులం బంగారం రూ. 1,54,400, కిలో వెండి రూ. 2,28,500కి చేరిక**
**గత రెండు రోజుల్లో బంగారం ధర రూ.4,600 మేర రికవరీ**

దేశీయ బులియన్ మార్కెట్లో శుక్రవారం బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అందిన సానుకూల సంకేతాలకు తోడు, అమెరికా డాలర్ విలువ క్షీణించడంతో పెట్టుబడిదారుల సెంటిమెంట్ బలపడింది. ఫలితంగా పసిడి, వెండి ధరలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి.

ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించిన గణాంకాల ప్రకారం, ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజే రూ. 1,900 మేర పెరిగి రూ. 1,54,400కు చేరింది. గురువారం ముగింపు ధర రూ. 1,52,500గా ఉంది. మరోవైపు, వెండి ధర సైతం భారీగా పుంజుకుంది. కిలో వెండిపై రూ. 4,500 పెరిగి రూ. 2,28,500 వద్ద స్థిరపడింది. అంతకుముందు రోజు దీని ధర రూ. 2,24,000గా నమోదైంది.



బంగారం ధరలు పెరగడం ఇది వరుసగా రెండో రోజు. గత రెండు సెషన్లలో కలిపి తులం బంగారంపై సుమారు రూ. 4,600 (3.07%) మేర రికవరీ నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,182 నుంచి 4,194 డాలర్ల శ్రేణిలో ట్రేడ్ కాగా, వెండి ధర మూడు నెలల కనిష్ఠ స్థాయి నుంచి కోలుకుని ఔన్సుకు 60.3 నుంచి 61 డాలర్ల మధ్య కదలాడింది.డాలర్ విలువ ఇటీవలి గరిష్ఠాల నుంచి తగ్గడంతో, డాలర్లలో ట్రేడ్ అయ్యే బంగారం, వెండి వంటి విలువైన లోహాలు ఇతర కరెన్సీల హోల్డర్లకు ఆకర్షణీయంగా మారాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. దీనికి తోడు భారత రూపాయి బలహీనపడటం కూడా దిగుమతి చేసుకునే బంగారం ధరలను పెంచింది. ద్రవ్యోల్బణ ఆందోళనలు ఉన్నప్పటికీ, సురక్షిత పెట్టుబడిగా బంగారానికి డిమాండ్ పెరిగింది. అయితే, ముడిచమురు ధరలలో అస్థిరత సమీప భవిష్యత్తులో బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.ఇక మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ ఫ్యూచర్స్ ధరలు 1.13 శాతం మేర పెరిగి 10 గ్రాములకు రూ. 1,51,300 సమీపంలో ట్రేడ్ అయ్యాయి. సిల్వర్ ఫ్యూచర్స్ కూడా 1.64 శాతం లాభపడి కిలోకు రూ. 2,24,859 వద్ద కదలాడాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో సాయంత్రం ట్రేడింగ్ ముగిసే సమయానికి 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ. 1,54,270గా, కిలో వెండి ధర రూ. 2.29 లక్షలుగా నమోదైంది.

# నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు.. యోగి సర్కారు కీలక నిర్ణయం!

**పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం**
**మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్ణయం**
**మోదీకి రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న యోగి**
**విమానాశ్రయం తొలి దశను మార్చిలో ప్రారంభించిన ప్రధాని మోదీ**
**తొలి దశలో ఏడాదికి 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో ఉన్న జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చాలని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై ఈ విమానాశ్రయాన్ని 'నరేంద్ర మోదీ అంతర్జాతీయ విమానాశ్రయం'గా పిలవనున్నారు. ప్రధాని మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపారు.



శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 39 ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. అనంతరం మీడియాతో మాట్లాడిన యోగి.. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌తో ప్రధానికి ప్రత్యేక అనుబంధం ఉందని, వారణాసి నుంచి ఎంపీగా ఎన్నికైన ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని చెప్పారు.

2017కు ముందు రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉండేవని యోగి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు, మెట్రో, రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థలతో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. అయోధ్య రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్ అభివృద్ధి వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు.

జెవార్‌లో నిర్మిస్తున్న నోయిడా విమానాశ్రయం ఉత్తర్‌ప్రదేశ్‌కు అందించిన గొప్ప బహుమతిగా యోగి అభివర్ణించారు. ఇది భవిష్యత్తులో దేశంలోనే కీలక విమానయాన కేంద్రంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విమానాశ్రయం తొలి దశను ప్రధాని మోదీ ఈ ఏడాది మార్చిలో ప్రారంభించారు. మొదటి దశలో ఏడాదికి సుమారు 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉండనుంది. నాలుగు దశల నిర్మాణం పూర్తయితే ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయాల్లో ఒకటిగా నిలవనుంది.

# డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

జయశంకర్ భూపాలపల్లి. వివిధ ప్రభుత్వ ఉద్యోగాల సాధన పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు డిజిటల్ లైబ్రరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిటల్ లైబ్రరీలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులతో మంత్రి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణ గ్రంథాలయాల్లో అందుబాటులో లేని పుస్తకాలను సైతం ఈ-లైబ్రరీ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా చదివే అవకాశం ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన నాణ్యమైన అధ్యయన సామగ్రిని డిజిటల్ రూపంలో పొందవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకాలు చేపడుతున్న నేపథ్యంలో నిరుద్యోగ యువతకు డిజిటల్ లైబ్రరీ ఎంతగానో తోడ్పడుతుందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు.జిల్లాలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకొని, 10 కంప్యూటర్లు, అవసరమైన ఫర్నిచర్ సమకూర్చిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మంత్రి అభినందించారు. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, గ్రంథాలయ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, లైబ్రేరియన్ శారద, ప్రజాప్రతినిధులు, పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఉత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి...

కమాన్ పూర్ గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి,స్టేషన్ పనితీరును సమీక్షించారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని 2 టౌన్ సీఐలు ప్రసాద్ రావు, లింగమూర్తి మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది నుంచి కమిషనర్ గౌరవ వందనం స్వీకరించారు.స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్,పోలీస్ స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని,రిసెప్షన్ సెంటర్ కి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, వాటిని క్రమపద్ధతిలో నిర్వహించాలని, కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయడంతోపాటు సంబంధిత రికార్డులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు, నేరాల నియంత్రణ చర్యలు, నిరంతర పోలీసు నిఘా, రాత్రి గస్తీ తదితర అంశాలపై సీఐని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.త్వరలో నిర్వహించనున్న దుర్గమ్మ ఉత్సవాలు, ఊరేగింపుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఊరేగింపుల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం డీజేలకు అనుమతి లేదనే విషయాన్ని ఉత్సవ నిర్వాహకులకు ముందుగానే స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓపెన్‌కాస్ట్ గనులు,సింగరేణి బొగ్గు గనులు, పారిశ్రామిక సంస్థల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు.ఆయా ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ, సంబంధిత భద్రతా సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. నేరాల నియంత్రణకు రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు.ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని,నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు.

# 'విల్సన్ ఐపీఎం'తో ఇబ్బంది లేదు

## పంటలకు మేలు చేస్తోంది.. ఫెర్టిలైజర్ షాపులతోనూ సమస్య లేదు అంటున్న రైతులు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 09 కన్నాయి గూడెం**'విల్సన్ ఐపీఎం' వినియోగంపై ఇటీవల పలు రకాల ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లిలో 40 నుంచి 50 మంది రైతులు సమావేశమై తమ అభిప్రాయాలను వెల్లడించారు. విల్సన్ ఐపీఎంను వినియోగిస్తున్న తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, పంటలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం కనిపించలేదని రైతులు తెలిపారు.



పంటల్లో పురుగులు, తెగుళ్ల నియంత్రణ కోసం వ్యవసాయ అధికారుల సూచనలు, తమకు అందుతున్న సమాచారం మేరకు వివిధ రకాల సస్యరక్షణ ఉత్పత్తులను వినియోగిస్తున్నామని రైతులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విల్సన్ ఐపీఎంను వినియోగించిన తమకు ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరగలేదని స్పష్టం చేశారు.

**ఫెర్టిలైజర్ షాపులతోనూ ఎలాంటి ఇబ్బంది లేదు**

విల్సన్ ఐపీఎం విషయంలో ఫెర్టిలైజర్ షాపుల యజమానులతోనూ తమకు ఎలాంటి ఇబ్బంది లేదని రైతులు తెలిపారు. ఎరువులు, సస్యరక్షణ మందులు కొనుగోలు చేసే విషయంలో తమపై ఎలాంటి ఒత్తిడి లేదని, తమ అవసరాలకు అనుగుణంగానే కొనుగోలు చేస్తున్నామని మీడియా ఎదుట స్పష్టం చేశారు.

**అనుభవం లేకుండా ఆరోపణలు చేయొద్దు**

విల్సన్ ఐపీఎం వల్ల రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయంటూ ప్రచారం చేయడం సరికాదని కొందరు రైతులు అభిప్రాయపడ్డారు. తాము స్వయంగా వినియోగించి పంటల పరిస్థితిని గమనిస్తున్నామని, తమ అనుభవంలో ఎలాంటి సమస్య ఎదురుకాలేదని తెలిపారు. రైతుల వాస్తవ అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన తర్వాతే ఏ నిర్ణయానికైనా రావాలని కోరారు.

ఈ సమావేశంలో అచ్చే ముత్తయ్య, సుబ్బుల సమ్మయ్య, తడకల మధుకర్, లలయ్య, వనపర్తి తిరుపతయ్య, అబ్బు సంపత్ తదితరులతో పాటు సుమారు 40--50 మంది రైతులు పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతో ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీకి భారీ నిధులు

## మంజూరైన నిధుల వివరాలను పాత్రికేయులకు వెల్లడించిన మున్సిపల్ చైర్మన్

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 9 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :-జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు శుక్రవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది,రాష్ట్ర వైద్య ఆరోగ్యడ శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ కృషితో ఆందోల్-జోగిపేట, మున్సిపాలిటీకి భారీ ఎత్తుననిధులనుమంజురు, చేయడం జరిగిందని మంజూరైన నిధుల వివరాలను మున్సిపల్ చైర్పర్సన్ ఎస్







కృష్ణారెడ్డి, వెల్లడించారు, జోగిపేటలో ఉన్న నెహ్రూమెమోరియల్ కళాశాలకు, విద్యార్థుల అవసరాల నిమిత్తం కళాశాలలో మౌలిక సదుపాయాలు వసతులకై 22, కోట్ల 73, లక్షల 57,000 రూపాయలను మంజూరు చేయడం జరిగింది.అలాగే గ్రామీణ క్రీడాకారులు, పట్టణంలో ఉన్న క్రీడాకారులు, క్రికెట్,వాలీబాల్ షటిల్,వివిధ క్రీడల్లో రాణించడానికి వారి నైపుణ్యాన్ని ప్రతిభను జిల్లా స్థాయిలో,గాని రాష్ట్రస్థాయి వరకు ఎదగాలని ఉద్దేశంతో ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి 10,కోట్ల రూపాయలు నిధులు మంజూరు, ఇంకా సరిపోకపోతే ఎన్నైనా నిధులు ఇవ్వడానికి మంత్రి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు,జోగిపేట బతుకమ్మ ఘాట్నిర్మాణం నూకై 1,కోటిరూపాయలు నిధులతో పనులు శరవేగంగాకొనసాగుతున్నాయి,మంత్రి కృషితో ఆర్డీవో ఆఫీస్ నిర్మాణానికి 5,కోట్ల 75,లక్షల రూపాయల నిధులుతో పనులుకొనసాగుతున్నాయి,జోగినాథ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రైతు వేదిక విశ్రాంతిభవనం ఆర్చి,సీసీ రోడ్స్, దుకాణ సముదాయం కు గాను 3, కోట్ల25,లక్షలరూపాయలు నిధులు మంజూరు చేయడం పనులు కొనసాగుతున్నాయి. జోగిపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను గాను 2,కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగింది. ఈ పనులు కూడాకొనసాగుతున్నాయి, అలాగే జోగిపేట పట్టణం వ్యాపార పరంగా అభివృద్ధిలో ముందుకు కొన్నసాగాలని ఉద్దేశంతో టూరిజం ఆబ్బుగా చేయడానికి 6, కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది,అలాగే సంగుపేట, ఎక్స్ రోడ్ నుండి అన్నాసాగర్ దర్గా వద్దవరకుడివైడర్స్, సెంటర్ లైటింగ్ సిస్టమ్ను డివైడర్ మధ్యలో వివిధ రకాలైన పూల చెట్లతో ఆర్చి నిర్మాణం పనులు పూర్తికావస్తున్నాయి.అలాగే మైనార్టీ వారి కొరకై బహుదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్ నిర్మాణమునకు 3, కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగింది,జోగిపేట ప్రాంతం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో అజ్జమర్రి వంతెన పనులు కొనసాగుతున్నాయి ఈ దారి పూర్తయితే అటు నర్సాపూర్,ఇటు జోగిపేట, మధ్య దూరం తగ్గుతుంది దీనివల్ల అటువైపు ఉన్న 20, గ్రామాల ప్రజలు జోగిపేటకు, రాకపోకలుకొనసాగిస్తారు , వ్యాపారం పెరుగుతుందని, ఉద్దేశంతోమంత్రి,పట్టుదలతోఈపనులుకొనసాగుతున్నాయి,అలాగేపురాతనమైన, క్లాక్ టవర్, అభివృద్ధి కొరకై నిధులు మంజూరు మంత్రి ద్వారా కృషి చేయడానికి ఇంకా ఆందోల్-జోగిపేటలో వివిధ వార్డులలో మిగిలిపోయిన పనులకు మంత్రి,దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తాను ప్రజల అవసరాల మేరకు ఎక్కడ ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే ప్రజలే కాకుండా పాత్రికేయ మిత్రులు పెద్దలు అందరి సహాయ సహకారాలతో ఆందోల్- జోగిపేట మున్సిపాలిటీని నెంబర్ వన్ మున్సిపాలిటీగా అభివృద్ధి పరుస్తానని మంత్రి, ఆశీస్సులు కృషితో మీ అందరి ఆశీర్వాదంతో అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో;-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాకూరి వెంకటేశం,మాజీ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్స్,ఎస్ సురేందర్ గౌడ్, గూడెం మల్లయ్య, కౌన్సిలర్లు,గడ్డి అరుణ్ కుమార్, రాజశేఖర్, శ్రీనివాస్, హరికృష్ణ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, తుపాకుల సునీల్ కుమార్, నాగరాజ్,ప్రవీణ్, శ్రీకాంత్,దుర్గేష్, చేనేత సంఘం అధ్యక్షుడు, పడిగే ఆత్మ కమిటీడచేనేత డైరెక్టర్ చిట్యాల మధు,తుడుం యాదయ్య, కోఆప్షన్ నెంబర్స్, జిశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రవి, శేఖర్ రెడ్డి,సైలాన్, అనిల్, శ్రీనివాస్,కృష్ణ, మురళి, నందు,కొత్త శ్రీశైలం,అబ్బసాలి,సతీష్, వెంకటేశం తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ వేదికపై నేరడిగుంట గ్రామపంచాయతీ ప్రస్తావన

## యువ సర్పంచ్ సాయికిరణ్ యాదవ్ కృషికి ఐఏఎస్ అధికారి ప్రశంసలు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 09 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** : దేశవ్యాప్తంగా ఎంపికైన 17, మంది సర్పంచులలో తెలంగాణ నుంచి సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం నేరేడుగుంట,కు ప్రాతినిధ్యం నేరేడుగుంట, గ్రామానికి చెందిన సర్పంచి ఒగ్గు సాయికిరణ్ యాదవ్,కు అవకాశం లభించడం విశేషం, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, పరిధిలోని తాగునీరు, పారిశుద్ధం, విభాగం (డిడిడబ్ల్యూఎస్ ) నిర్వహించిన జాతీయ స్థాయి సర్పంచి సంవాద్, కార్యక్రమంలో, ఆయన తన గ్రామ అభివృద్ధి ఆలోచనలను, ప్రజల భాగస్వామ్య ప్రాముఖ్యతను వివరించారు, ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి అధికారులు పాల్గొనగా, స్వచ్ఛభారత్ మిషన్ జాయింట్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి శ్రీమతి ఐశ్వర్య సింగ్, సర్పంచ్ సాయికిరణ్ చెప్పిన అంశాలను, ప్రస్తావిస్తూ ప్రశంసించారు, సర్పంచ్ మాటలకు జాతీయ స్థాయి ప్రశంసలు, ఒక గ్రామ సర్పంచ్ వ్యక్తం చేసిన, ఆలోచన జాతీయ స్థాయి కార్యక్రమంలో ప్రస్తావనకు వచ్చి, ఉన్నతాధికారి ప్రశంసలు అందుకోవడం నేరేడుగుంట, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది, ఈ గుర్తింపు తనకే కాకుండా, నేరెడిగుంట గ్రామ ప్రజలకు, పారిశుధ్య కార్మికులకు, గ్రామ అభివృద్ధి కోసం సహకరిస్తున్న, ప్రతి ఒక్కరికి చెందుతుందని, సర్పంచి ఒగ్గు సాయికిరణ్ యాదవ్, తెలిపారు, ప్రజల భాగస్వామ్యంతో, గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా, ఆదర్శ



గ్రామంగా, తీర్చిదిద్దేందుకు, కృషి చేస్తానని, సర్పంచి ఒగ్గు సాయికిరణ్ యాదవ్, తెలిపారు.

# వేయి కోట్ల సైబర్ క్రైమ్ కేసు కీలక మలుపు

## సత్తుపల్లి వేంసూరు మండలాలలో సైబర్ క్రైమ్,సీట్ అధికారులు తనిఖీలు.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 9:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి కేంద్రం పెనుబల్లి పోలీస్ స్టేషన్ నమోదు ఐన సైబర్ క్రైమ్ కేసు దర్యాప్తు స్వతంత్ర దర్యాప్తు సంస్థ సిట్ కు అప్పగించడంతో సైబర్ క్రైమ్ కేసు కీలక మలుపు తిరిగింది.సత్తుపల్లి వేంసూరు,మండలాల్లో శుక్రవారం ఉదయం సైబర్ క్రైమ్, డీఎస్పీ కె వి ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్,సీట్, అధికారుల సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.గత ఏడాది వీ.ఎం.బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సంచలనం





సృష్టించిన వెయ్యి కోట్ల సైబర్ క్రైమ్ కేసును ఫైబర్ క్రైమ్, సీట్ అధికారులు మరోసారి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.ఈ క్రమంలో సైబర్ క్రైమ్ కేసులో నిందితుడిగా ఉన్న సత్తుపల్లి కి చెందిన బొప్పన నాగప్రసాద్ ఇంట్లో అధికారులు తనిఖీలు చేపట్టారు.ఈ సోదాల్లో ఒక బెంజ్ కారు, రెండు ల్యాప్‌టాప్‌లు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.దీంతోపాటు కేసు దర్యాప్తున కు ఉపయోగపడే కీలక డాక్యుమెంట్లను కూడా సీజ్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం తెలుస్తుంది.మరో నిందితుడు వేంసూరు మండలం రాజుగూడెంలోనూ అధికారులు సోదాలు నిర్వహించారు.అక్కడ మరో నిందితుడిగా పేర్కొంటున్న మేడా సతీష్ కుమార్ ఇంట్లో తనిఖీలు చేపట్టారు.సత్తుపల్లి, వేంసూరులో ఏకకాలంలో నిర్వహించిన ఈ సోదాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. స్వాధీనం చేసుకున్న వస్తువులు, డాక్యుమెంట్ల ఆధారంగా సైబర్ క్రైమ్, సీట్ ఉన్నత అధికారులు తదుపరి దర్యాప్తు కొనసాగించనున్నారు.

# పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మర్పల్లి కలాన్ నందు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎంపీడీవో శాంతమ్మ




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 9(ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలంపీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మర్పల్లి కలాన్ నందు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి ముఖ్య అతిథిగా ఎంపీడీవో శాంతమ్మహాజరై విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనం గురించి వివరించడం జరిగింది. బతుకమ్మ సంబరాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.అనంతరం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంజిలయ్య మాట్లాడుతూ తెలంగాణ పండుగల విశిష్టత గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పద్మ మేడం ,ఏ ఏ పి సి చైర్మన్ శ్రీమతి శ్యామలమ్మ , పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.




# భూ రీ సర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ రైతులతో మాట్లాడి సర్వేయర్లకు పలు సూచనలు



**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబర్ 9:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి మండలం నాగిశెట్టిపల్లి, షామీర్‌పేట మండలం పొన్నాల గ్రామాల్లో జరుగుతున్న సర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా భూ రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పట్టాదారు పాస్‌బుక్‌లోని భూ ఆధార్ నంబర్ ఆధారంగా ఆన్‌లైన్‌లో భూమి లొకేషన్‌ను గుర్తిస్తున్నట్లు ఆయా మండలాల తహసీల్దార్లు అదనపు కలెక్టర్‌కు వివరించారు. సర్వే జరుగుతున్న ప్రాంతాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులతో మాట్లాడారు. సర్వే ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సర్వేయర్లకు పలు సూచనలు చేశారు.

ఈ పర్యటనలో మూడుచింతలపల్లి తహసీల్దార్ ఇద్రిస్, షామీర్‌పేట తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ హామీతో సమ్మె విరమించిన జగిత్యాల మెడికోలు

జగిత్యాల డిసెంబర్ 15 నాటికి జగిత్యాల మెడికల్ కాలేజీ భవనం, హాస్టల్ భవనాలు, ప్లేగ్రౌండ్, మెస్ తదితర మౌలిక వసతుల నిర్మాణ పనులను పూర్తి చేసి ఇస్తామని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ విద్యార్థులతో మాట్లాడి మంత్రుల హామీ విషయం వివరించారు. మంత్రులు ఇచ్చిన హామీ కలెక్టర్ ప్రకటించడంతో విద్యార్థులు సమ్మె విరమించారు

## హైదరాబాద్‌లోకి ఫ్లయింగ్ ఫ్లీ ఎలక్ట్రిక్ బైక్స్..

రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు చెందిన ఎలక్ట్రిక్ మొబిలిటీ బ్రాండ్ ఫ్లయింగ్ ఫ్లీ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. బెంగళూరులో వినియోగదారుల నుంచి వచ్చిన మంచి స్పందనతో దేశవ్యాప్తంగా విస్తరణ చేపడుతున్న సంస్థ.. హైదరాబాద్‌లో నాలుగు సేల్స్, సర్వీస్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఎర్రగడ్డలో ప్రత్యేక స్టోర్‌తో పాటు మరో మూడు సర్వీస్ కేంద్రాల ద్వారా వినియోగదారులకు విక్రయాలు, సాంకేతిక సహాయం, నిర్వహణ సేవలు అందించనుంది.

# పేదలకు విద్య, వైద్యం అందించడమే ప్రథమ ప్రాధాన్యత

## ప్రభుత్వ పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పనిచేయాలి: ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబర్ 9:** ప్రభుత్వ పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పేదలకు విద్య, వైద్యం అందించడంలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. శుక్రవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ--ణ×ూనూ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై శాఖలవారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఛైర్మన్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

మల్కాజిగిరి, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించేందుకు హోమ్‌లెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఎంపీ సూచించారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి పరిశుభ్రత పాటించాలని, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాల కొరతను పరిష్కరించి సేవలను మెరుగుపరచాలని సూచించారు. గృహహింసకు గురవుతున్న మహిళలకు అండగా నిలిచే సఖి కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు అవసరమైన వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా, అవసరమైన మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రసూతి గదుల్లో తగిన సౌకర్యాలు కల్పించి పేదలకు 24 గంటల పాటు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పేద కార్మికులకు అత్యవసర వైద్యం అందేలా ఆసుపత్రుల్లో తగిన ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను విస్తృతం చేయాలని, శిక్షణ పొందిన వారికి ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు లభించేలా సంబంధిత శాఖలు కృషి చేయాలని ఈటల రాజేందర్ సూచించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ పారిశ్రామిక, విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించి బ్యాంకు రుణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బలహీన వర్గాలు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలతో పాటు అర్హులైన ఇతరులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుణాలు మంజూరయ్యేలా చూడాలని పేర్కొన్నారు.

పరిశ్రమల శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రుణ పథకాల ప్రయోజనాలను అర్హులకు సకాలంలో అందించాలని సూచించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించాలని, జిల్లా ఖనిజ నిధులను (డీఎంఎఫ్) ప్రధానంగా విద్య, వైద్యం, అత్యవసర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించాలని స్పష్టం చేశారు.

పార్కుల అభివృద్ధికి చర్యలు

నగం వనాల యోజన కింద పట్టణ పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీ సూచించారు. జిల్లాలోని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వెట్‌ల్యాండ్ చెరువులను గుర్తించి వాటి పరిరక్షణకు కంచెలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రహదారుల విస్తరణ పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతులను త్వరగా మంజూరు చేయాలని కోరారు. జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు.

పాఠశాలల్లో నాణ్యమైన భోజనం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలని, మెనూ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సహకారంతో విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు.

అర్హులకు ఇళ్ల కేటాయింపు

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో పూర్తి పారదర్శకత పాటించాలని, అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతనిస్తూ అర్హులను ఎంపిక చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయం, ఉద్యాన పంటలకు ఎదురయ్యే నష్టాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలు,= అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు సమర్పించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని ఎంపీ అధికారులకు సూచించారు.

# డాన్ బాస్కో స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

### ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా సంబరాలు




**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 9:** తల్లాడ మండలం పినపాక గ్రామంలోని డాన్ బాస్కో స్కూల్ ఆవరణలో దసరా పండుగను పురస్కరించుకొని ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో ముస్తాబై, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అమర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరుతు, చప్పట్లు కొడుతూ సాంప్రదాయ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చదువుతో పాటు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకే ఇటువంటి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినుల ఆటపాటలతో పాఠశాల ఆవరణలో కోలాహల వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

## ఏసీబీ, హైడ్రా, పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్న హైడ్రా

హైదరాబాద్, అక్టోబరు 09: హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలని శుక్రవారం హైడ్రా ఒక ప్రకటనలో కోరింది. ఏసీబీ(యాంటీ కరప్షన్ బ్యూరో) లేదా స్థానిక పోలీసు స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయాలని సూచించింది. అక్రమ కట్టడాలు, అనుమతి లేని నిర్మాణాలపై హైడ్రా ఎక్కడా నేరుగా చర్యలు తీసుకోదని స్పష్టం చేసింది. జీహెచ్ ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీల విజ్ఞప్తి మేరకే ప్రమాదకరమైన భవనాలను హైడ్రా తొలగిస్తోందని పేర్కొంది. హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడడం.. ప్రజలను భయపెట్టి డబ్బులు గుంజినట్టు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు, తమకు నేరుగా వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా ఈ ప్రకటన చేసింది. కూలిపోయే స్థితిలో ఉండి.. ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించే భవనాలపై హైడ్రా చర్యలు తీసుకుంటుంది. ఇలాంటి భవనాల్లో హాస్టళ్లు నిర్వహించరాదని ఇప్పటికే హితవు పలికింది. సురక్షితమైన భవనాల్లోకి హాస్టళ్లు మార్చాలని సూచించింది. ఇందుకుగాను డిసెంబరు 31వ తేదీ వరకూ గడువు ఇచ్చిన విషయాన్ని హైడ్రా ఈ సందర్భంగా గుర్తు చేసింది. హైడ్రా పేరు చెప్పి డబ్బులు దండుకునే వారిపై నేరుగా హైడ్రా, ఏసీబీ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని సూచించింది. అలాగే స్థానిక పోలీసు స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయాలని పేర్కొంది. హైడ్రా పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వారు చెప్పిన మాటలు నమ్మి ఎలాంటి చెల్లింపులు చేయవద్దని సూచించింది. × ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు: ఏసీబీ టోల్‌ఫ్రీ నంబరు 1064హైడ్రా కంట్రోల్ రూం టోల్‌ఫ్రీ నంబరు 1070

## బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు.

కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. నూతులకుంట్ల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శుక్రవారం ఫ్రంట్ బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో చెట్ల పొదలు, మట్టిని తొలగించి ప్రాంతాన్ని శుభ్రం చేశారు.అలాగే గ్రామంలోని ప్రతి వార్డులో బతుకమ్మలను ఏర్పాటు చేసే ప్రదేశాలను శుభ్రపరిచారు. పండుగ సందర్భంగా మహిళలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు నిమజ్జన ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవేపై పేలుడు పదార్థాలు,నగదు పట్టివేత.

## 200 కిలోల జిలెటిన్ స్టిక్స్, రూ.30 లక్షల నగదు స్వాధీనం.




**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 9:** మండల పరిధిలోని గ్రీన్‌ఫీల్డ్ హైవేపై శుక్రవారం అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న పేలుడు పదార్థాలను పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా టాస్క్‌ఫోర్స్, వేంసూరు పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో సుమారు 200 కిలోల జిలెటిన్ స్టిక్స్, రూ.30 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి హైదరాబాద్‌కు ూ 08 ఖూ 2298 నంబరు గల బొలెరో వాహనంలో పేలుడు పదార్థాలను, నగదు తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో గ్రీన్‌ఫీల్డ్ హైవేపై తనిఖీలు చేపట్టి వాహనాన్ని పట్టుకున్నారు. అయితే పట్టుకున్న నగదు దొంగ నోట్ల, ఒరిజినలా అనేది పోలీసులు తేల్చాల్సి ఉంది ..ఈ క్రమంలోనే పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది... అనంతరం వాహనాన్ని వేంసూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పేలుడు పదార్థాలను ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు? ఎక్కడికి తరలిస్తున్నారు? నగదుకు సంబంధించిన వివరాలేమిటి? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ముగిసిన టీజీఎస్ఆర్టీసీ యూనియన్ ఎన్నికలు



ఘట్‌కేసర్, అక్టోబర్ 9:. మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉప్పల్ డిపో, ఉప్పల్ జోనల్ వర్క్‌షాప్, చెంగిచెర్ల డిపోల్లో శుక్రవారం నిర్వహించిన టీజీఎస్ఆర్టీసీ యూనియన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి మేడిపల్లి పోలీసుల పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది మూడు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1,489 ఓట్లకు గాను 1,464 ఓట్లు పోలయ్యాయి. దీంతో 98.32 శాతం పోలింగ్ నమోదైంది. ఉప్పల్ డిపోలో 634 ఓట్లకు 622, ఉప్పల్ జోనల్ వర్క్‌షాప్‌లో 210 ఓట్లకు 207, చెంగిచెర్ల డిపోలో 645 ఓట్లకు 635 ఓట్లు పోలయ్యాయి.

### సైబర్ నేరాల పైన అవగాహన సదస్సు.

కమాన్ పూర్ మండలంలోని కల్వచర్ల గ్రామంలోని శివాలయం ఆంగడి వద్ద ఎస్సై టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పైన ఏఎస్ఐ స్వామి అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ సెల్ ఫోన్ ద్వారా వచ్చే తెలియాని సమాచారాన్ని ఓపెన్ చెయాటం ద్వారా బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బు ను నేరగండ్లు దోచ్చుకుంటున్నారని, మిఋకు తెలియకుండానే సోమ్ము మాయం అవుతుందని, దిని పైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అయన సూచించారు.గుర్తుతెలియాని వ్యక్తులు అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఆయన ప్రజలను కోరారు. సైబర్ సమావేశంలో హైడ్ కానిస్టేబుల్ లక్ష్మి నారాయణ (లఖన్ ),కె రాజు,ఎం కుమార్, కనకయ్య , శ్రీ నివాస్ ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణలోకి అకున్ సబర్వాల్

హైదరాబాద్, అక్టోబరు 9, సీనియర్ ఐపీఎస్ అధికారి అకున్ సబర్వాల్ తిరిగి తెలంగాణ క్యాడర్‌లోకి రానున్నట్లు సమాచారం. దీంతో రాష్ట్ర పోలీసు, రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. కేంద్ర డిప్యుటేషన్ పూర్తి చేసుకున్న ఆయనకు త్వరలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందన్న ప్రచారం నేపథ్యంలో.. గతంలో ఆయన చేపట్టిన సంచలనాత్మక టాలీవుడ్ డ్రగ్స్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. 2017లో హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ రాకెట్ దర్యాప్తులో అప్పటి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్న అకున్ సబర్వాల్ కీలక పాత్ర పోషించారు. ఆయన నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం పలువురు సినీ ప్రముఖులను విచారించింది.అప్పట్లో ఎల్ఎస్‌డీ,ఎండీఎంఏ వంటి మాదకద్రవ్యాల సరఫరా వ్యవహారం హైదరాబాద్‌లో సంచలనం సృష్టించింది. డ్రగ్ పెడ్లర్ల అరెస్టుల అనంతరం వారి కాంటాక్ట్ లిస్టుల్లో సినీ ప్రముఖుల ఫోన్ నంబర్లు ఉన్నాయన్న అంశం ఆధారంగా పలువురికి నోటీసులు ఇచ్చి విచారించారు. అయితే కేవలం ఫోన్ నంబర్లు ఉండటం, పరిచయం ఉండటం మాత్రమే నేరానికి ఆధారం కాదని దర్యాప్తు సంస్థలు స్పష్టం చేశాయి. అప్పట్లో సినీ పరిశ్రమను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారన్న విమర్శలను సబర్వాల్ కూడా ఖండించారు.తదుపరి దశలో ఈ కేసుల దర్యాప్తు తీరుపై పలు ప్రశ్నలు తలెత్తాయి. 2024లో ఈ వ్యవహారానికి సంబంధించిన ఆరు కేసులను తగిన ఆధారాలు లేవన్న కారణంతో కోర్టు కొట్టివేసినట్లు నివేదికలు వెల్లడించాయి. దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలు పాటించలేదని, కొన్ని కేసుల్లో సరైన సాక్ష్యాలు లేవని కోర్టు పేర్కొన్నాయి.ఇక అంతకు ముందే అకున్ సబర్వాల్ కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లిపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన తిరిగి తెలంగాణకు రావడం సహజంగానే పాత కేసుపై ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆయన రాకతో డ్రగ్స్ కేసును ప్రభుత్వం తిరిగి తెరుస్తుందనే ప్రచారం జరుగుతోంది. దాంతో పాటు ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇస్తారన్నది కూడా చర్చనియాంశంగా మారింది. రేవంత్ సర్కార్ డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపుతుండగా.. తిరిగి అదే బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందన్న చర్చ కూడా నడుస్తోంది.ఒకవేళ ఆయనకు ఆ బాధ్యతలనే అప్పగిస్తే.. అప్పటి దర్యాప్తులో నమోదైన అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి సమీక్షిస్తుందా ? దర్యాప్తులో ప్రస్తావనకు వచ్చిన పేర్లపై మరింత లోతైన విచారణకు అవకాశం ఉంటుందా ? అప్పట్లో రాజకీయ, సినీ వర్గాల్లో చర్చకు వచ్చిన ఇతర పేర్లు ఏమైనా అధికారిక దర్యాప్తు రికార్డుల్లో ఉన్నాయా ? ఉంటే వాటి వివరాలు ప్రజలకు వెల్లడవుతాయా ? అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మొత్తంగా అకున్ సబర్వాల్ రీఎంట్రీతో పాత డ్రగ్స్ కేసు రాజకీయ రంగు పులుముకుంటుందా, లేక ఇది కేవలం ఒక సీనియర్ అధికారి క్యాడర్ రిటర్న్‌గానే మిగిలిపోతుందా అన్నది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది.

ఆయనకు లభించే పోస్టింగ్, ప్రభుత్వం తీసుకునే తదుపరి నిర్ణయాలు ఈ చర్చకు మరింత ఊతమిచ్చే అవకాశం ఉంది.ఇక అకున్ సబర్వాల్ సతీమణి సీనియర్ ఐఏఎస్ స్మితా సబర్వాల్ వ్యక్తిగత కారణాలతో లాంగ్ లీవ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

# మలుపులు తిరుగుతున్న రాజకీయం

## రేవంత్ టార్గెట్ గా కేటీఆర్ 'ఓపెన్ లెటర్స్'

హైదరాబాద్, అక్టోబరు 9, తెలంగాణ రాజకీయం ప్రతిరోజూ కొత్త మలుపులు తిరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా నిర్ణయాలు, వివాదాస్పద వ్యాఖ్యలు, బిఆర్ఎస్ శ్రేణులపై జరుగుతున్న పోలీసు కేసుల విచారణల సందర్భంలో.. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదే పదే కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖలు రాయడం , ఎక్స్ వేదికగా నేరుగా ట్యాగ్ చేస్తూ రేవంత్‌ను అదుపులో పెట్టుకోండి అని డిమాండ్ చేయడం చర్చనీయాంశమవుతోంది. అయితే, కాంగ్రెస్ అధిష్ఠానానికి అత్యంత సన్నిహితుడిగా, తెలంగాణలో పార్టీని అధికారంలోకి తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డిపై ప్రత్యర్థి పార్టీ నాయకుడు ఫిర్యాదు చేస్తే రాహుల్ గాంధీ చర్యలు తీసుకుంటారా అంటే.. అసలు అటువంటి అవకాశమే లేదనేది అందరికీ తెలిసిన సత్యం. మరి లాజిక్‌కు అందని ఈ ఫిర్యాదుల వ్యూహం వెనుక కేటీఆర్ ,

బిఆర్ఎస్ ఆశిస్తున్న అసలు రాజకీయం ఏమిటి?కేటీఆర్ లక్ష్యం రాహుల్ గాంధీ ద్వారా రేవంత్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకునేలా చేయడం కాదు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ప్రచారం చేసే భారత రాజ్యాంగ పరిరక్షణ , ప్రజాస్వామ్య విలువలు , వ్యక్తి స్వేచ్ఛ అనే సిద్ధాంతాలలోని నైతిక వైరుధ్యాన్ని జాతీయ స్థాయిలో ఎండగట్టడమే బిఆర్ఎస్ ప్రధాన వ్యూహం. ఢిల్లీలో ప్రజాస్వామ్యం గురించి ఉపన్యాసాలు ఇచ్చే రాహుల్ గాంధీ, తెలంగాణలో తమ సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ సోషల్ మీడియా నేతలను అరెస్ట్ చేస్తుంటే , విపక్షాల ప్రతినిధులపై కేసులు పెడుతుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారనే ప్రశ్నను కేటీఆర్ సమాజం ముందుకు తెస్తున్నారు.ఈ వ్యూహంలో ఉన్న మరో కీలకమైన అంశం.. నైతిక బాధ్యత ను అధిష్ఠానం భుజాన పెట్టడం. రేవంత్ రెడ్డి చేసే వ్యాఖ్యలు , నిర్ణయాలు కాంగ్రెస్ పార్టీ అధికారిక విధానమా కాదా అని ప్రశ్నించడం ద్వారా, రేవంత్ చర్యలకు రాహుల్ గాంధీ కూడా నైతిక బాధ్యత వహించక తప్పని పరిస్థితిని బిఆర్ఎస్ కల్పిస్తోంది. రాహుల్ గాంధీ ఈ ఫిర్యాదులపై స్పందించకపోయినా లేదా మౌనంగా ఉన్నా.. అది రేవంత్ నిర్ణయాలకు రాహుల్ మద్దతు ఉందనే సంకేతం అని, కాంగ్రెస్ మార్క్ సిద్ధాంతాలు కేవలం ప్రచారానికేనని నెటిజన్లలో ప్రచారం చేయడానికి బిఆర్ఎస్‌కు ఒక బలమైన లీడ్ లభిస్తోంది. దీనికితోడు, తెలంగాణ రాజకీయాలను కేవలం హైదరాబాద్ బోర్డర్లకే పరిమితం చేయకుండా జాతీయ మీడియా , ఢిల్లీ రాజకీయ వర్గాల్లోకి తీసుకెళ్లడానికి ఈ 'ఓపెన్ లెటర్స్' వ్యూహం తోడ్పడుతోంది. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీని నేరుగా ట్యాగ్ చేస్తూ లేఖలు రాసినప్పుడు లేదా విమర్శలు చేసినప్పుడు నేషనల్ మీడియా కూడా దీనిపై దృష్టి సారిస్తోంది. దీనివల్ల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చే విమర్శలు, ఆరోపణలు జాతీయ స్థాయిలో హైలైట్ అయ్యి కాంగ్రెస్ ఇమేజ్‌ను దెబ్బతీసే అవకాశం ఏర్పడుతోంది.అలాగే, కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలు,

సీనియర్ నేతల అసంతృప్తిపై మానసిక ఒత్తిడి పెంచడం కూడా ఇందులో దాగి ఉన్న మరో ప్లాన్. సీఎం రేవంత్ రెడ్డి వైఖరిపై ఢిల్లీ పెద్దలకు ఫిర్యాదులు వెళ్లడం వల్ల, కాంగ్రెస్‌లోని రేవంత్ వ్యతిరేక వర్గానికి లేదా పాతకాపులకు ఒక రకమైన రాజకీయ మద్దతు లభిస్తుందని, అది కాంగ్రెస్ అంతర్గత విభేదాలను మరింత ఉద్రేకపరుస్తుందని బిఆర్ఎస్ భావిస్తోంది. మరోవైపు, ఈ ఫిర్యాదులపై కాంగ్రెస్ శ్రేణులు , సీఎం రేవంత్ రెడ్డి చాలా తేలికగా స్పందిస్తున్నారు. ప్రత్యర్థి ఫిర్యాదులను చూసి ఏ హైకమాండ్ కూడా తమ ప్రజాదరణ ఉన్న ముఖ్యమంత్రిని తప్పు పట్టదని, కేటీఆర్ కేవలం సోషల్ మీడియా పబ్లిసిటీ మరియు కవరేజ్ కోసమే ఇటువంటి డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ డిజిటల్ వింగ్ తిప్పికొడుతోంది. కేటీఆర్ రాహుల్ గాంధీకి చేసే ఫిర్యాదులు రేవంత్ రెడ్డి పదవిని ఊడగొట్టడానికి కాదని, రాహుల్ గాంధీ నైతికతను ప్రశ్నించడం ద్వారా జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లో పడేయడానికి వేస్తున్న ఒక తెలివైన పొలిటికల్, మీడియా గేమ్ అని బీఆర్ఎస్ నేతలంటున్నారు.

# కాంగ్రెస్ వ్యూహాలకు ఎదురుదెబ్బలు

హైదరాబాద్, అక్టోబరు 9, తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ దూకుడు పెంచింది. ఆ పార్టీ దూకుడును అడ్డుకునేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది. అయినప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు, సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదవుతున్న కేసులు కోర్టుల్లో నిలవట్లేదు. బలమైన సెక్షన్లు నమోదు చేయకపోవడంతో కేసులు కోర్టుల్లో వీగిపోతున్నాయి. ఇది అధికార పార్టీ వర్గాల్లో తీవ్ర కలవరం రేపుతోంది. రాజకీయ ప్రత్యర్థుల దూకుడుకు కళ్లెం వేయాలని భావిస్తున్న కాంగ్రెస్ వ్యూహాలు అడుగడుగునా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తమను అప్పటి ప్రభుత్వం ఎలా వేధించిందో, ఎన్నిసార్లు జైలుకు పంపిందో కాంగ్రెస్ నేతలు పదే పదే గుర్తుచేసుకుంటున్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అదే స్థాయిలో ప్రతిపక్ష నేతలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని భావించినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిని, ఇతర ప్రముఖ నాయకులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై అధికార పార్టీ నేతలు పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు.అయితే.. పోలీసులు నమోదు చేస్తున్న కేసుల్లో గట్టి సెక్షన్లు ఉండటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నామమాత్రపు సెక్షన్ల కారణంగా నిందితులు సులభంగా కోర్టుల నుంచి ఊరట పొందుతున్నారు. జ్యుడీషియల్ రిమాండ్ దక్కకపోగా, కొద్ది గంటల్లోనే బెయిల్ పై బయటకు వస్తున్నారు. ఇది కాంగ్రెస్ శ్రేణులను నిరుత్సాహపరుస్తోంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయి. గతంలో తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కఠినమైన పోలీసు చర్యలను ఎదుర్కొన్నామని.. కానీ ఇప్పుడు ప్రతిపక్షాలపై అలా ఎందుకు వ్యవహరించలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ భవిష్యత్తులో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తమ పరిస్థితి ఏమిటనే అభద్రతాభావం

కొందరు నేతల్లో కనిపిస్తోంది.పోలీస్ యంత్రాంగం సరైన లీగల్ సెక్షన్లను ప్రయోగించడంలో విఫలమవుతోందని, దీనివల్ల అధికార పార్టీ పరువు పోవడంతో పాటు ప్రత్యర్థులకు రాజకీయ మైలేజీ దక్కుతోందని పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము ఫిర్యాదులు ఇస్తున్నప్పటికీ, తగిన ఆధారాలతో కూడిన పటిష్టమైన ఎఫ్ఐఆర్‌లు నమోదు కాకపోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని వాపోతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో కీలక చర్చ జరుగుతోంది. ఎంతమందిపై కేసులు పెట్టామనేదాని కంటే, పెట్టిన కేసులు ఎంత బలంగా ఉన్నాయనే దానిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. సోషల్ మీడియా పోస్టులు లేదా వ్యక్తిగత విమర్శల విషయంలో ప్రత్యర్థులను న్యాయపరంగా గట్టిగా నిలువరించాలంటే మరింత లోతైన లీగల్ రీసెర్చ్, పకడ్బందీ చట్టపరమైన చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.ఎదుటివారి దూకుడుకు అడ్డుకట్ట వేయడంలో ప్రస్తుత వ్యూహాత్మక లోపాలను సరిదిద్దకపోతే, అది రాబోయే కాలంలో పార్టీకి మరింత నష్టం చేకూర్చే ప్రమాదం ఉంది.

ఏది ఏమైనప్పటికీ, చట్టపరమైన చిక్కులను అధిగమించి బీఆర్ఎస్ దూకుడును కట్టడి చేయడం కాంగ్రెస్ సర్కార్‌కు ప్రస్తుతం పెద్ద సవాల్‌గా మారింది.

# విజిల్ బ్లోయర్స్ సోషల్ మీడియా వింగ్

హైదరాబాద్, అక్టోబరు 9, తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల తూటాలు రోజురోజుకూ మరింత పదునెక్కుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా బిఆర్ఎస్ అధినేతలు కేటీఆర్, హరీష్ రావులను లక్ష్యంగా చేసుకుని ల్యాండ్ కేటాయింపులు, ప్రాజెక్టుల నిర్వహణపై చేస్తున్న ఆరోపణలు మీడియా, సోషల్ మీడియా వేదికల్లో ట్రెండింగ్‌గా మారుతుండగా.. దానికి పోటీగా రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆస్తులు, వ్యాపార లావాదేవీలపై బీఆర్ఎస్ చేసిన ఆరోపణలు మాత్రం ప్రజా చర్చగా మారడంలో విఫలమవుతున్నాయి. ఒక వైపు సీఎం విమర్శలకు కేటీఆర్, హరీష్ రావు సుదీర్ఘ ప్రెస్ మీట్లు పెట్టి వివరణలు ఇస్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం బీఆర్ఎస్ విమర్శలను పెద్దగా పట్టించుకోవడం లేదు. దీనికి ప్రధాన కారణం ఆరోపణలు గుప్పించే నాయకత్వ స్థాయి, కమ్యూనికేషన్ వ్యూహం లో ఉన్న వ్యత్యాసమేనని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి స్వయంగా మైక్ ముందుకొచ్చి నేరుగా కేటీఆర్, హరీష్ రావుల పేర్లను ప్రస్తావిస్తూ దాడి చేస్తుంటే, బీఆర్ఎస్ మాత్రం సీఎం కుటుంబంపై చేసే ఆరోపణలను పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మన్నె క్రిషాంక్ ద్వారా డిజిటల్ వేదికలపైకి వదులుతోంది. కేటీఆర్, హరీష్ రావు లాంటి అగ్రనేతలు నేరుగా ముందుండి ఈ ఆరోపణలకు బాధ్యత తీసుకోకపోవడం వల్ల, ఇవి కేవలం సోషల్ మీడియా ఇన్చార్జ్ చేసే వ్యక్తిగత కామెంట్లు, పాయింట్లు లేని డిజిటల్ డ్రామా గా మాత్రమే జనాల్లోకి వెళ్తున్నాయి.మరోవైపు, బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంలో విశ్వసనీయత, ఆధారాల కొరత స్పష్టంగా కనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రేవంత్ రెడ్డి కుటుంబ వ్యాపారాలు , ఆస్తులపై బీఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ విడుదల చేస్తున్న పోస్టులు, పేపర్ క్లిప్పింగులు క్షేత్రస్థాయి ఆధారాలతో కాకుండా ఆరోపణల స్థాయిలోనే ఉండిపోతున్నాయి. సరైన అధికారిక పత్రాలు లేకుండా ప్రతిరోజూ చేసే ఈ దాడి పట్ల సాధారణ ప్రజల్లో పొలిటికల్ సాచ్యురేషన్ పెరిగిపోవడంతో సోషల్ మీడియాలో కూడా వీటికి ఆశించిన స్పందన లభించడం లేదు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ , సీఎం రేవంత్ రెడ్డి ఈ ఆరోపణలకు సైలెంట్‌గా ఉండటం కూడా ఒక పక్కా వ్యూహంలో భాగమేనని విశ్లేషిస్తున్నారు. ప్రతిపక్షం నుంచి వచ్చే ప్రతి చిన్న విమర్శకూ సీఎం స్థాయిలో సమాధానం ఇస్తే, ఆ ఆరోపణకు అనవసరంగా హైప్ ఇచ్చినట్లవుతుందనేది కాంగ్రెస్ డిజిటల్ ప్లానర్స్ ఆలోచన. ప్రతిపక్ష నాయకులే రక్షణ ధోరణిలోకి వెళ్లి సుదీర్ఘ వివరణలు ఇస్తుండటంతో, రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైలెంట్‌గా ఉంటూనే చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఆ వార్తలకు బ్రేక్ వేస్తోంది. బీఆర్ఎస్ చేస్తున్న మరొక ప్రధాన వ్యూహాత్మక తప్పిదం.. తమ పార్టీ అగ్రనాయకత్వం కాకుండా సోషల్ మీడియా వింగ్ నేతలను విజిల్ బ్లోయర్స్ గా ప్రాజెక్ట్ చేయడం! కేటీఆర్ లేదా హరీష్ రావు ప్రెస్ మీట్ పెట్టి ఆధారాలు బయటపెడితే వచ్చే పొలిటికల్ ఇంపాక్ట్ వేరుగా ఉంటుంది. కానీ ఇన్చార్జ్‌ల ద్వారా ఆరోపణలు చేయించి, ప్రభుత్వం వారిపై కేసులు పెట్టగానే ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు అంటూ కేటీఆర్ ట్వీట్లు చేయడం వల్ల.. ప్రజలకు ఇది కేవలం ఒక లీగల్ ,డిజిటల్ ఫైట్ లాగానే కనిపిస్తోంది తప్ప, నిరూపించబడిన పెద్ద స్కామ్‌లాగా అనిపించడం లేదని అనుకుంటున్నారు. విమర్శలకు పొలిటికల్ ఇమేజ్, స్పష్టమైన ఆధారాలు తోడైనప్పుడే అవి ప్రజల్లో నానుతాయి. రేవంత్ రెడ్డి విసురుతున్న పొలిటికల్ పంచ్‌లకు ప్రత్యక్షంగా కౌంటర్ ఇస్తూ రక్షణలో పడిపోయిన బీఆర్ఎస్, సీఎం కుటుంబంపై చేసే ఆరోపణల్లో మాత్రం రెండో శ్రేణి నాయకత్వాన్ని వాడటం ద్వారా పెద్ద వ్యూహాత్మక తప్పిదమే చేసింది. ఈ డిజిటల్ వార్తల్లో మైండ్ గేమ్‌ను గెలవాలంటే బీఆర్ఎస్ తన దాడి వ్యూహాన్ని, నాయకత్వ బాధ్యతను పూర్తిగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఓటర్ల నమోదుకు పెద్ద ఎత్తున అప్లికేషన్లు

హైదరాబాద్, అక్టోబరు 9, తెలంగాణలో ఎస్ఐఆర్ కీలక దశకు చేరుకుంది. యువ ఓటర్లు, కొత్తగా అర్హత పొందిన పౌరులతో పాటు విదేశాల్లో ఉన్న భారతీయుల నుంచి కూడా భారీగా దరఖాస్తులు వచ్చాయి. మరోవైపు అడ్రస్ మార్పులు, పేర్లు, ఇతర వివరాల సవరణ కోసం పెద్ద సంఖ్యలో అభ్యర్థనలు నమోదయ్యాయి. ఓటర్ల పేర్ల తొలగింపుపై వచ్చిన అభ్యంతరాలను కూడా ఎన్నికల అధికారులు పరిశీలిస్తున్నారు. హైదరాబాద్ జిల్లా నుంచి కొత్త ఓటు నమోదుకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య ప్రత్యేకంగా గణనీయంగా ఉంది. అనంతరం నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కొత్త ఓటు కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 4,88,417 ఫామ్-6 దరఖాస్తులు అందినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అలాగే విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల నుంచి 6,270 ఫామ్-6ఎ దరఖాస్తులు వచ్చాయి. ఓటర్ల వివరాల్లో మార్పులు, చిరునామా సవరణలు వంటి అంశాల కోసం 5,04,782 ఫామ్-8

దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు, తొలగింపు అభ్యర్థనల కోసం ఫామ్-7లు కూడా వేల సంఖ్యలో వచ్చాయి.ఫామ్-7 ద్వారా ఇప్పటికే ఉన్న ఓటరు పేరును తొలగించాలన్న అభ్యంతరాలు, తొలగింపు అభ్యర్థనను దాఖలు చేయవచ్చు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా దాఖలైన క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు అక్టోబర్ 7వ తేదీతో ముగిసింది. వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలను పరిశీలించి నవంబర్ 5వ తేదీ వరకు పరిష్కరించనున్నారు. ఆ తర్వాత నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఎన్నికల జాబితా సవరణకు సంబంధించిన ఈ షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ముందుగానే ప్రకటించింది.జిల్లాల వారీగా చూస్తే కొత్త ఓటు నమోదు కోసం అత్యధిక దరఖాస్తులు హైదరాబాద్ జిల్లా నుంచి వచ్చినట్లు ఎన్నికల కార్యాలయం వెల్లడించింది. హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో 1,93,135 ఫామ్-6 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 29,226 దరఖాస్తులు ఇప్పటికే ఆమోదం

పొందినట్లు సమాచారం. అలాగే హైదరాబాద్ జిల్లా నుంచి 4,127 మంది ఎన్ఆర్ఐలు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. చిరునామా, ఇతర వివరాల మార్పు కోసం 1,44,495 ఫామ్-8 దరఖాస్తులు అందాయిఓటర్ల తొలగింపు అంశంలో హైదరాబాద్ జిల్లా కూడా చర్చనీయాంశంగా మారింది. ఫామ్-7ల దాఖలాపై హైదరాబాద్ నగరంలో రాజకీయ వివాదం నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఇటీవల బల్క్‌గా సమర్పించిన ప్రీ-ఫిల్డ్ ఫామ్-7ల వ్యవహారం కూడా వెలుగులోకి వచ్చింది. అయితే ఎన్నికల అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత తుది ఓటర్ల జాబితాలో ఓటర్ల సంఖ్య గణనీయంగా మారే అవకాశం ఉందని తాజా రిపోర్టులు సూచిస్తున్నాయి. ఇప్పటికే కోట్లాది మంది ఓటర్ల వివరాలను పరిశీలించి తుది జాబితాలో చేర్చేందుకు అధికారులు ప్రక్రియ కొనసాగిస్తున్నారు. నవంబర్ 9వ తేదీన వెలువడే తుది జాబితాతో రాష్ట్రంలోని ఓటర్ల సంఖ్యపై స్పష్టత రానుంది. కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నవారు, తమ వివరాల్లో మార్పులు కోరినవారు తుది జాబితా ప్రచురణ తర్వాత.. తమ పేరు, వివరాలు ఓటర్ల జాబితాలో సరిగ్గా నమోదయ్యాయో లేదో పరిశీలించుకోవడం కీలకమని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొంటున్నారు.

# ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

## హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురయింది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో ఇటీవల ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఏపీ ప్రభుత్వం, సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఏపీ సర్కార్ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది.

# సిద్దిపేటలో 10 కె రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే హరీష్ రావు




సిద్దిపేట జిల్లాగా ఆవిర్భవించి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న సిద్దిపేట జిల్లా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్లో ఏర్పాటు చేసిన 10ఐ రన్ ను మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు జెండా ఊపి ప్రారంభించారు. శుక్రవారం ఉదయాన్నే ఆహ్లాదకరమైన వాతావరణంలో వేలాది మంది యువతీ యువకులు, క్రీడాకారులు, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు ఈ పరుగులో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా అనేది ఒక దశాబ్దాల కల. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్దిపేట జిల్లా చేస్తామని 30 ఏళ్లు, 40 ఏళ్లు గోడల మీద రాతలు, ఎన్నికల నినాదాలు, కరపత్రాలు చూశాం. కానీ ఆ కలను నిజం చేసుకున్న రోజు 2016 అక్టోబర్ 11. 2016 అక్టోబర్ 11కు పదేళ్లు నిండుతున్నాయి.. అంటే మన సిద్దిపేట జిల్లాకు 10 ఏళ్లు నిండుతున్నాయి. ఈ పదేళ్లు నిండుతున్న పండుగలో మీరందరూ ఈ 10ఐ రన్లో పాల్గొనడానికి రావడం చాలా సంతోషం. ఇంత పొద్దున్నే ఎంతో ఆహ్లాదకరంగా, ఉత్సాహభరితంగా ఈ 10ఐ రన్లో మీరందరూ పాల్గొంటున్నారు. ఈ రన్ ఎంత వేగంగా జరుగుతుందో.. మన సిద్దిపేట జిల్లా కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

ఇవాళ జిల్లా ఏర్పడ్డ తర్వాత అది ఎంసెట్ పరీక్ష అయినా, ఇంకే రకమైన పరీక్షలైనా మన సిద్దిపేటలోనే మనం చేసుకోగలుగుతున్నాం. ముఖ్యంగా మంచిర్యాల జిల్లా, సిద్దిపేట జిల్లా, మెదక్ జిల్లా ఇలా ప్రజలకు ఎన్నో కోరికలు ఉండేవి. ఆ 33 జిల్లాల కలను నిజం చేసి, 33 అభివృద్ధి కేంద్రాలను తీర్చిదిద్దిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.

# అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన చెస్ క్రీడాకారిణి శివాంశికను అభినందనలు మంత్రి పొన్నం



హైదరాబాద్ జమ్మూలో నిర్వహించిన అండర్-17 జాతీయ స్థాయి చెస్ పోటీల్లో రజత పతకం సాధించి, వరల్డ్ యూత్ కామన్వెల్త్ పోటీలకు ఎంపికైన చిఅట, చిఈఓ టైటిల్ హోల్డర్ శివాంశికను మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్లోని మినిస్టర్ క్వార్టర్స్లో అభినందించి సత్కరించారు.

మంత్రి మాట్లాడుతూ చిన్న వయసులోనే చెస్లో అసాధారణ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో రజత పతకం సాధించడం ఎంతో అభినందనీయం. అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం మన రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు.

భవిష్యత్తులో శివాంశిక మరిన్ని విజయాలు సాధించి, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. తన ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించి, మరెందరో యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

# తెలంగాణ సంస్కృతికి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ

## జిల్లా ఇంటర్ విద్యార్థి కళాశాల ప్రిన్సిపాల్ కలకొండ రవీందర్ రెడ్డి

కోహెడ సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కోహెడ లో ముందస్తు బతుకమ్మ వేడుకలకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.ప్రకృతిని పూజించే ఒక గొప్ప సాంప్రదాయం మన బతుకమ్మ అని వర్ష రుతువు ముగిసి, శరదృతువు ఆరంభమయ్యే ఈ కాలంలో చెరువులన్నీ జలకళను సంతరించుకుంటాయి. గునుగు, తంగేడు, బంతి, చామంతి లాంటి అడవి పూలన్నీ ప్రకృతి మాత ఒడిలో నవ్వుతూ విరబూస్తాయి. ఆ పూలన్నింటినీ తెచ్చి, ఎంతో కళాత్మకంగా, గోపురం ఆకారంలో పేర్చి, బతుకమ్మను తయారుచేయడం మరియు ఆడబిడ్డలంతా ఒక దగ్గర చేరి లయబద్ధంగా పాటలు పాడటం మన సంస్కృతి నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు అలరించిన ఉత్సవాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కందాల వెంకటేశం, వార్డు మెంబర్లు జగన్, శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు యాదగిరి, రాజమౌళి,రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నీరజ, రజిత,సుజాత,నరేష్ అశోక్ సీతారామయ్య,యు. శ్రీనివాస్, చిరంజీవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సాయి కృష్ణ లాకప్ డెత్ కేసు ఛార్జ్ షీట్ సమర్పించిన సిట్

విజయవాడ 'గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసు'లో సిట్ కోర్టుకు ఆధారాలతో సహా ఛార్జిషీట్ సమర్పించింది. 86 పేజీల కేసు చార్జిషీట్ లో సీఐ నాగరాజుతో పాటు ఏడుగురిని నిందితులుగా చేర్చించింది. సాయికృష్ణ కస్టోడియల్ టార్చర్ తో మృతి చెందాడు.. మృతి వెలుగులోకి రాకుండా ఏడుగురు నిందితులు ఆధారాలు ధ్వంసం చేశారు. లాకప్ డైరీ, జనరల్ డైరీ, సెంట్రీ బుక్ లో సాయికృష్ణ వివరాలు నమోదు చేయలేదు. లాకప్ లో సాయికృష్ణ ఆనవాలు దొరకకుండా పెయింట్ వేయించడం, సీసీటీవీ ఫుటేజ్ ధ్వంసం చేశారని తన నివేదికలో పేర్కొంది

# రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాల




సిద్దిపేట నుండి సిరిసిల్ల వరకు రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారుశుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రైల్వే ప్రాజెక్టు ముఖ్య అధికారులు, రెవెన్యూ,అర్ అండ్ బి, పిఆర్ అధికారులతో సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఎన్. నవ్య శ్రీ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.జిల్లాలో చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో రైల్వే లైన్ నిర్మాణంలో పెండింగ్ లో సమస్యలు, బ్రిడ్జి నిర్మించే ప్రాంతాల్లో భూ సేకరణ వివరాలు గూర్చి రైల్వే అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. చిన్నకోడూరు మండలంలో చిన్నకోడూరు మాచాపూర్, గంగాపూర్ విఠలాపూర్, నారాయణరావు పేట మండలం లో గుర్రాలగొంది, జక్కాపూర్ గ్రామాల్లో పెండింగ్ సమస్యల గూర్చి అధికారులతో క్లుప్తంగా చర్చించారు. పెండింగ్ లో ఉన్న ప్రాంతాలను రైల్వే, రెవెన్యూ, అర్ అండ్ బి, పిఆర్, అందరూ కలిసి పర్యవేక్షణ చేసి, బ్రిడ్జి నిర్మాణం చేపట్టే దగ్గర డైవర్షన్ బీటీ రోడ్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను, భూ సేకరణ పెండింగ్ తదితర పూర్తి సమాచారాన్ని జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రైల్వే పనుల వల్ల పక్కన రైతులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చెయ్యాలని, బ్రిడ్జి నిర్మాణాలు వేగంగా పూర్తి చెయ్యాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే పనులు అయ్యేంతవరకు స్థానిక శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డిఓ సదానందం, రైల్వేస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మూర్తి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు - స్థానిక ఎన్నికలకు షెడ్యూల్..

స్థానిక ఎన్నికల షెడ్యూల్ కు ముహూర్తం ఫిక్స్ అయింది. సుప్రీం కోర్టులో బీసీ రిజర్వేషన్ల పైన నిర్ణయం వెలువడింది. హైకోర్టు తీర్పునే సుప్రీం సమర్థించింది.ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్ ను తిరస్కరించింది. ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో.. షెడ్యూల్ ప్రకటించేలా ఎన్నికల సంఘం తుది కసరత్తు చేస్తోంది. రిజర్వేషన్ల పైన అంచనాలు సిద్దం అయినట్లు తెలుస్తోంది. దీంతో.. రాష్ట్రంలో ఎన్నికల సమరం మొదలు కానుంది.బీసీ రిజర్వేషన్ల పై సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పునే సమర్థించింది. 34 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ను కొట్టివేసిన సుప్రీంకోర్టు... రిజర్వేషన్లు 50 శాతం మించరాదని తేల్చి చెప్పింది. ఎన్నికల నిర్వహణ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైకోర్టు నిర్దేశించిన గడువు లోగా ఎన్నికలు నిర్వహించేలా సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది.దీంతో...స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు సహచర మంత్రులకు సీఎం చంద్రబాబు సైతం స్పష్టం చేశారు. ఈ రోజు (శుక్రవారం) సాయంత్రం లేదా 12వ తేదీన నోటిఫికేషన్ రావడం ఖాయమని మంత్రివర్గ భేటీలోనే వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కూటమి ఐక్యతకు భంగం కలిగించకుండా వ్యవహరించాలని ఆదేశించారు. పట్టణ స్థానిక సంస్థలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించే ఆలోచన ఉందన్నారు.కాగా, స్థానిక ఎన్నికల ప్రక్రియ నవంబరు నెలాఖరుకు ముగుస్తుందని తెలిపారు. దీంతో.. నవంబర్ ద్వితీయార్థంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది.కాగా, ఇటు రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల పైన పూర్తి సమాయత్తం అవుతోంది. ఎన్నికల ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిస్థితులపై సమీక్షించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ దిశా నిర్దేశం చేసింది.ఓటర్ల జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై కమిషన్ అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణపై ఈ సమావేశంలో జిల్లా యంత్రాంగానికి ఎస్ఈసీ కీలక ఆదేశాలు, మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో, ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. అటు రాజకీయ పార్టీలు సైతం షెడ్యూల్ వేళ అప్రమత్తం అవుతున్నాయి.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల వల్ల కలిగే వ్యాధులను నిర్మూలిద్దాం

విజయవాడ నగరంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించేందుకు ప్రతి ఇంటిలో ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం మల్లికార్జున పేట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు దోమల నివారణపై సూచనలు అందించారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ నగరంలో దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ శాస్త్రీయ పద్ధతుల్లో విస్తృత చర్యలు చేపడుతోందన్నారు. ప్రధాన కాలువల్లో పూడిక తొలగింపు చేపట్టి ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా నిరంతర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాక్టర్ ఆధారిత ప్రత్యేక యంత్రాలు, బోట్ల సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కలు, చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను తొలగిస్తున్నామని చెప్పారు.సిబ్బంది చేరుకోలేని ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేసి దోమల లార్వా పెరగకుండా నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిరంతరం ఫాగింగ్, యాంటీ లార్వల్ స్ప్రేయింగ్ నిర్వహించడంతో పాటు, దోమల లార్వాను ఆహారంగా తీసుకునే గాంబూసియా చేపలను నీటి వనరుల్లో విడిచిపెట్టి జీవసంబంధిత పద్ధతులను కూడా అమలు చేస్తున్నామని వివరించారు.నగరపాలక సంస్థ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో వారానికి ఒకరోజు, ముఖ్యంగా ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించి, ఇంటి లోపల, బయట, డాబాపై మరియు పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.వాడుకలో లేని బకెట్లు, మగ్గులు, తొట్లు, డ్రమ్ములు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్లు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు, నీటి నిల్వ ఉండే ఇతర పాత్రలను ప్రతి శుక్రవారం తప్పనిసరిగా పరిశీలించి వాటిలోని నీటిని పూర్తిగా పారబోయాలని సూచించారు. కేవలం ఐదు నుంచి ఏడు రోజుల పాటు నిల్వ ఉన్న నీటిలోనే దోమల లార్వా వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందువల్ల వారానికి ఒకసారి నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి ప్రజలకు ప్రత్యక్షంగా చూపిస్తూ, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా దోమల వ్యాప్తిని శాశ్వతంగా నియంత్రించవచ్చని వివరించారు. పరిశుభ్రమైన పరిసరాలు, ప్రజల అప్రమత్తత, నగరపాలక సంస్థ చర్యలు కలిసివస్తేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను పూర్తిగా నియంత్రించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు మాజీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్యామ్, హెల్త్ సూపర్ వైజర్స్ సిహెచ్ పిచ్చేశ్వరరావు, శివ శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా విభాగం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఆచార్య ముదిగొండ శివప్రసాద్ మృతిపట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం



హైదరాబాద్ ప్రముఖ సాహితీవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి ఆచార్య ముదిగొండ శివప్రసాద్ మృతిపట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సాహిత్య రంగంలో నవలా రచయితగా, చరిత్ర పరిశోధకుడిగా, విమర్శకుడిగా, వ్యాసకర్తగా ఆచార్య ముదిగొండ శివప్రసాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు పాఠకులకు మన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో వారు విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ముదిగొండ శివప్రసాద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సాహితీ సహచరులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పునాది చదువులోనే తడబాటు!

## (హెచ్. ప్రతాప్)

ఐదో తరగతికి చేరుకున్నా భాగహారాల్లో ఆశించిన సామర్థ్యం లేదు. మాతృభాష తెలుగులోనూ నిర్దేశిత నైపుణ్యాలను సాధించలేకపోతున్నారు. కూడికలు చేయగలుగుతున్న విద్యార్థులు తీసివేతలు, గుణకారాల దగ్గరకు వచ్చేసరికి వెనుకబడుతున్నారు. తెలంగాణలో ప్రాథమిక విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు నిర్వహించిన పునాది అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన (ఎఫ్ఎల్ఎన్) పరీక్ష ఫలితాలు విద్యా వ్యవస్థలోని కీలకమైన సవాలును వెలుగులోకి తెచ్చాయి. అక్టోబర్ 7న వెల్లడైన ఫలితాలు ప్రాథమిక స్థాయిలో బోధన నాణ్యతను మరింత మెరుగుపరచాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి.

ఐదో తరగతి విద్యార్థుల్లో గణితానికి సంబంధించిన నిర్దేశిత సామర్థ్యాలను సాధించినవారు కేవలం 13.5 శాతం కాగా, తెలుగులో 8.8 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. గణితంలో కూడికలకు సంబంధించిన ప్రశ్నల్లో 67.60 శాతం మంది నిర్ణీత స్థాయి సాధించగా, తీసివేతల్లో 47.70 శాతం, గుణకారాల్లో 29.10 శాతం, భాగహారాల్లో కేవలం 16.20 శాతం మంది మాత్రమే ఆ స్థాయికి చేరుకున్నారు. గణిత ప్రక్రియల సంక్లిష్టత పెరిగేకొద్దీ విద్యార్థుల సామర్థ్యం తగ్గుతున్నట్లు ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

నాలుగో తరగతి విద్యార్థుల పరిస్థితి కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆంగ్లంలో వాక్యాలను చదవడం, చదివిన విషయాన్ని అర్థం చేసుకోవడం, ధారాళంగా చదవడం, రాయడం వంటి నైపుణ్యాలన్నింటిలో నిర్దేశిత స్థాయి సాధించినవారు 9.10 శాతం మాత్రమే. కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలకు సంబంధించిన గణిత సామర్థ్యాలను సాధించినవారు 10.60 శాతానికే పరిమితమయ్యారు. రెండో తరగతిలో తెలుగులో 2.20 శాతం, ఉర్దూలో 1.30 శాతం, ఆంగ్లంలో 4.50 శాతం మంది మాత్రమే నిర్దేశిత స్థాయికి చేరుకున్నారు.

జూలైలో నిర్వహించిన ఈ పరీక్షల్లో రెండో తరగతికి చెందిన 1,59,675 మంది, మూడో తరగతిలో 1,55,057 మంది, నాలుగో తరగతిలో 1,62,329 మంది, ఐదో తరగతిలో 1,56,521 మంది చొప్పున మొత్తం 6,33,582 మంది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేశారు. ఒక్కో నైపుణ్యానికి సంబంధించిన ప్రశ్నల్లో కనీసం 80 శాతం సరైన సమాధానాలు ఇచ్చినవారినే ఆ సామర్థ్యం సాధించినవారిగా పరిగణించారు. అందువల్ల నిర్ణీత స్థాయిని చేరుకోని విద్యార్థులకు ఆయా అంశాల్లో ప్రాథమిక పరిజ్ఞానం లేదని భావించకూడదు. ఈ ఫలితాలు పరీక్ష పరిధిలోకి వచ్చిన పాఠశాలల విద్యార్థులకే సంబంధించినవి.

ఈ పరిస్థితిని కేవలం విద్యార్థుల వైఫల్యంగా కాకుండా బోధనా వ్యవస్థను బలోపేతం చేసుకునే అవకాశంగా చూడాలి. చదవడం, రాయడం, ప్రాథమిక గణితంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించాలి. ఉపాధ్యాయులకు తగిన శిక్షణ, ఆధునిక బోధనా సామగ్రి సమకూర్చాలి. ప్రతి విద్యార్థి పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచాలి. అక్షరజ్ఞానం సంఖ్యలకే పరిమితం కాకుండా జీవితానికి ఉపయోగపడే సామర్థ్యంగా మారాలి. ప్రాథమిక విద్య పునాదులు బలపడితేనే భవిష్యత్తు తరాల విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి.

# పేమ్మెన్ క్యాంప్ స్కూలు లో మానసిక వికలాంగులకు మధ్యాహ్నం భోజనం పంపిణీ





హైద్రాబాద్ అక్టోబర్ 9:హెయల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ హెయల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్, సీఈఓ, డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి,కర్మానాలోని వా సవి నగర్ లో గల పేమ్మెన్ క్యాంప్ స్కూలు లో దాదాపు 100 మంది పిల్లలకు సికింద్రాబాద్ రమేష్

ఆధ్వర్యంలో మానసిక వికలాంగులు లకు ఈరోజు మధ్యాహ్నం భోజనం పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఫౌండర్ చైర్మన్ డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి మాట్లాడుతూ మానవతా దృక్పథం తో చేపట్టే ఇ లాంటి కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

# తల్లాడలో ఘనంగా గ్యార్మీ వేడుకలు.

### సంప్రదాయబద్ధంగా వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగిన ర్యాలీ. మత సామరస్యం,ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా గ్యార్మీ పండుగ.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 9:**తల్లాడ పట్టణంలో గ్యార్మీ వేడుకలు ఘనంగా, సంప్రదాయబద్ధంగా జరిగాయి.పీర్ల ముజావర్ షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. తరతరాలుగా వస్తున్న మతపరమైన ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు మత పెద్దలు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గ్యార్మీ పండుగలో భాగంగా నిర్వహించిన ర్యాలీ సంప్రదాయబద్ధంగా కొనసాగింది.పీర్ల ముజావర్ షేక్ యూసుఫ్ నేతృత్వంలో మరో ముఖ్య మత పెద్ద మాలీ సాబ్‌తో పాటు కమిటీ సభ్యులు షేక్ బడేమియా,షేక్ నన్నే సాబ్,షేక్ నాగులా సహకారంతో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో షేక్ యాసిన్ పాషా (దాదా),మదారి జానీ, పటాన్ జానీ,షేక్ నాగుల్,మీరా,సోందు, రఫీ,అక్బర్, మహిళలు చిన్నారులు ఉత్సాహంగా ర్యాలీలో తదితర ప్రముఖులు పాల్గొన్నారు. స్థానికుల సహకారం, మత పెద్దల సమన్వయంతో గ్యార్మీ వేడుకలు ఘనంగా కొనసాగాయి.

# ఢిల్లీలో పటిష్ట బందోబస్తు

న్యూఢిల్లీ దేశ రాజధాని ఢిల్లీలో వరుస అందోళనలు జరుగుతున్న నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేసారు. నాలుగు రోజులుగా ఇండియా కూటమి ఆందోళనలతో నగరం స్తంభిస్తుంది. శనివారం జంతర్ మంతర్ లో సిజెపి , వామపక్ష విద్యార్థి సంఘాలనిరసన జరగనుంది. ఇండియా కూటమి, సిజెపి, వామపక్ష విద్యార్థి సంఘాల ఆందోళనల నేపథ్యంలో వేలాది భద్రతా బలగాల మోహరింపు సిద్దం చేసారు. శనివారం ఢిల్లీలోకి దాదాపు 50 వేల మంది ప్రవేశించే అవకాశం ఉందని సెంట్రల్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది. దాంతో ఢిల్లీ పోలీసులకు అదనంగా దాదాపు 26 వేల మంది సాయుధ బలగాల మోహరింపు సిద్దం చేసారు. బెంగాల్, చత్తీస్గడ్ నుంచి వెంటనే ఢిల్లీకి వెళ్లేలా 7000 మంది సీఆర్పీఎఫ్ బలగాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు ఇచ్చింది. జంతర్ మంతర్ సహా మధ్య ఢిల్లీలోని సమస్య త్మక ప్రాంతాల్లోకి ఎవరిని అనుమతించేది లేదని పోలీసులు అంటున్నారు. ఢిల్లీలోకి ప్రవేశించే అన్ని సరిహద్దు మార్గాల్లోనూ చెక్పోస్టుల ఏర్పాటు చేసారు. 12వ తేదీ వరకు దాదాపు 26 వేల మంది సాయి దళాల సిబ్బంది ఢిల్లీ పోలీసులకు అదనంగా ఇప్పటికే ఢిల్లీలో వివిధ ప్రాంతాల్లో దాదాపు 5,000 మంది వెళ్లి పోలీస్ సిబ్బంది పహారా నిర్వహిస్తున్నారు. జంతర్ మంతర్ పార్లమెంటు వైపు వెళ్లే అన్ని మార్గాల్లోనూ మల్టీ లేయర్ బారికేట్స్ ఏర్పాటు చేసారు. సెంట్రల్ ఢిల్లీలోని మద్యం దుకాణాలన్నింటినీ మూసివేసేయాల్సిందిగా ఢిల్లీ ఎక్సైజ్ శాఖకు పోలీసులు లేఖ రాసారు.

# యాంటీ డోపింగ్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

### క్రీడల్లో పారదర్శకత, నైతిక విలువలు, నిష్పక్షపాత పోటీలు SATG వైస్ చైర్పర్సన్, ఎండీ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి



హైద్రాబాద్ అక్టోబర్ 9:తెలంగాణలో క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక సిబ్బందికి యాంటీ డోపింగ్ నిబంధనలపై అవగాహన కల్పించే లక్ష్యంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (SATG), నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (NADA) సహకారంతో శు క్రవారం గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో యాంటీ డోపింగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.

తెలంగాణలో జరగనున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026, నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ (NIDJAM) తదితర ప్రధాన క్రీడా పోటీల నేపథ్యంలో క్రీడా సిబ్బందిని అన్ని విధాలుగా సన్నద్ధం చేయడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (NADA)కు చెందిన లీడ్ డోపింగ్ కంట్రోల్ ఆఫీసర్, యాంటీ డోపింగ్ ఎడ్యుకేటర్ డాక్టర్ నేహా సింగ్ పాల్గొని యాంటీ డోపింగ్ నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకత, క్రీడాకారులు పాటించాల్సిన నియమ నిబంధనలు, డోపింగ్ ఉల్లంఘనలకు సంబంధించిన పరిణామాలను వివరించారు. క్రీడల్లో న్యాయబద్ధమైన పోటీలు, పారదర్శకత, నైతిక విలువలు, క్రీడా స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆమె వివరించారు. క్రీడాకారులు తమ ప్రతిభ, కృషి, క్రమశిక్షణతో విజయాలు సాధించాలని, నిషేధిత పదార్థాల వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు రవీందర్, శిరీష, స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు రాజ్‌వీర్, రవికుమార్, స్వర్ణలత, సురేష్ కాలేరు తదితరులతో పాటు కోచ్‌లు, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు (PET\T), ఫిజియోథెరపిస్టులు, ఇతర క్రీడా సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా SATG వైస్ చైర్పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి మాట్లాడుతూ, తెలంగాణలో క్రీడారంగాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు, క్రీడల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు SATG నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక నిపుణులకు అవసరమైన అవగాహన, నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన, నిష్పక్షపాత క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు.

ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కోచ్‌లు, సాంకేతిక అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, శారీరక విద్యా బోధకులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడతాయని ఆమె తెలిపారు. రాష్ట్రంలో బలమైన, నైతిక విలువలతో కూడిన క్రీడా సంస్కృతిని నిర్మించేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

రానున్న ప్రధాన క్రీడా పోటీలను వృత్తిపరమైన ప్రమాణాలతో, పూర్తి పారదర్శకతతో, నిర్దేశిత క్రీడా నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు SATG కట్టుబడి ఉందని సంస్థ స్పష్టం చేసింది

# న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 12వ అంతర్రాష్ట్ర స్థాయి ఛాంపియన్స్ షిప్ పోటీలు.



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 9:**అక్టోబర్11,12వ తేదీలలో వైరా లోని న్యూ లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో 12వ రాష్ట్రస్థాయి తెలంగాణ సీనియర్స్ జిల్లాల సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ పోటీలు -2026( పురుషుల విభాగం,స్త్రీల విభాగం ) నిర్వహిస్తున్నట్లు ఖమ్మం జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షులు డా. కాపా మురళీకృష్ణ తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా సెపక్ తక్రా అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఇక్కడ జరిగే పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయనున్నట్లు మరియు వీరు ఈనెల 29 నుండి నవంబర్ 3 వరకు గ్వాలియర్, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు అని తెలుపుతూ, ఈ క్రీడల్లో పాల్గొనటానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఉమ్మడి పది జిల్లాల పురుషుల జట్లు, 10 జిల్లాల స్త్రీల జట్లు పాల్గొంటాయని తెలియజేశారు. సుమారుగా 150 మంది క్రీడాకారులు, 10 మంది రెఫరీస్ మరియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సభ్యులు 20 మంది పాల్గొంటారని తెలియజేశారు. పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి మరియు ఉచిత భోజన సదుపాయం న్యూ లిటిల్ పవర్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ అంతర్ జిల్లాల సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ పోటీలకు ముస్తాబైన న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల. ఖమ్మం జిల్లా సెపక్ తక్రా పోటీలకు సిద్ధమైన న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలను పరిశీలించిన డాక్టర్ కాపా మురళీకృష్ణ.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు గౌరవ శ్రీ మాలోతు రామదాసు నాయక్ , సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డిసిసి చైర్మన్ నూతి సత్యనారాయణ , వైరా ఏసిపి సారంగపాణి , వైరా చైర్ పర్సన్ కాపా చంద్రకళ, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ సునీల్ రెడ్డి పాల్గొంటారని సెపక్ తక్రా సంఘం అధ్యక్షులు కాపా మురళీకృష్ణ తెలిపారు.

# అర్ధరాత్రి ఫిషింగ్ హార్బర్ పనులను పరిశీలిచిన మంత్రి కొల్లు

మచిలీపట్నం మంత్రి కొల్లు రవీంద్ర గురువారం అర్ధరాత్రి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ కు వెళ్లారు. అర్ధాంతంగా పనులు నిలిపి వేయడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికారుల బాధ్యతారాహిత్యం, గుత్తేదారు నిర్లక్ష్య వైఖరిపై అసహనం వ్యక్తం చేసారు. హార్బర్ నుండే కలెక్టర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. కాంట్రాక్టర్ ఉద్దేశ్య పూర్వకంగా పనులు జాప్యం చేస్తున్నారని కలెక్టర్ కి ఫిర్యాదు చేసారు. మీరెందుకు దృష్టి పెట్టడం లేదని కలెక్టర్ ని ప్రశ్నించారు. మూడేళ్ల కాలపరిమితితో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఐదేళు పూర్తయినా ఎందుకు పనులు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలని నిలదీసారు. అవసరమైతే కాంట్రాక్ట్ టెర్మినేట్ చేయాలని కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు.

ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు సూచించారు. పనులు పూర్తి చేయడానికి నాలుగు నెలలు సమయం ఇవ్వాలని మంత్రిని గుత్తేదారు కోరారు. ఇంకెంత సమయం ఇవ్వాలని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికే రెండు సంవత్సరాలు కాల పరిమితిని పెంచినా పురోగతి లేదని మండిపడ్డారు. సీ మౌత్ డిజైన్ రాకపోవడం వల్ల పనుల్లో ఆలస్యం అయిందని గుత్తేదారు తెలిపాడు. కుంటిసాకులు ఇంకెన్ని రోజులు చెబుతారని గుత్తేదారుపై మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఇకపై ఉపేక్షించేది లేదని హెచ్చరికలు జారీ చేసారు. తక్షణం పనులు ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేయకపోతే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అవసరమైతే కాంట్రాక్ట్ టెర్మినేట్ చేసి కాంట్రాక్టర్ ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు.

# అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారు

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**
**పెనుబల్లిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ స్థాయి సన్నాహక సమావేశం**
**ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు అయ్యేలా కృషి చేయాలి**



పెనుబల్లి మండలం, వీఎం బంజర్ లోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ఖమ్మం నల్గొండ వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ స్థాయి సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి అర్హుడైన గ్రాడ్యుయేట్ ఓటు నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉపాధ్యాయులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఎల్ఐసీ ఉద్యోగులు, వైద్య సిబ్బంది సహా అన్ని వర్గాల వారిని వ్యక్తిగతంగా కలిసి ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియను ఆన్‌లైన్‌లో త్వరితగతిన పూర్తి చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రతిరోజూ ప్రజలను కలిసి ఓటు నమోదు చేయించాలని సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని విమర్శించారు. ఉద్యోగులు పీఆర్సీ, డీఏలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆయా వర్గాల సమస్యలను ప్రజలకు వివరించి, వారి మద్దతును కోరాలని నాయకులకు సూచించారు.

విద్యుత్ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సండ్ర

రాష్ట్రంలో రైతులు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. బొగ్గు నిల్వలను సక్రమంగా వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొంటూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేస్తూ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేయించే బాధ్యతను తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మాజీ జెడ్పీటీసీ చెక్కిరాల మోహన్ రావు, లక్కినేని వినీల్, కోటగిరి సుధాకర్ బాబు, మందడపు అశోక్ కుమార్, ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు టీవీ రామారావు, సర్పంచులు నారపోగు శారద, బానోతు పాప, జొన్నలగడ్డ రాంబాబు, చింతనపు శ్రీనివాసరావు, చలికాని నీలాద్రి బాబు, కొప్పుల గోవిందరావు తదితర గ్రామాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంతో పారదర్శకత -- ప్రజా భాగస్వామ్యంతో సుపరిపాలన.

**సమాచార హక్కుపై ప్రజల్లో అవగాహన పెంచాలి.**
**చట్టం అమలులో అధికారులు బాధ్యతగా పనిచేయాలి.**
**జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు.**

**మలుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 09 ములుగు** సమాచార హక్కు వారోత్సవాలు--2026లో భాగంగా శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం--2005 జిల్లా స్థాయి వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.




హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ సమాచార కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్న సమాచార హక్కు వారోత్సవాలు--2026 రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సీహెచ్ మహేందర్, సంపత్ రావు, అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.



ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ, పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తామని, విధుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని సూచించారు. అక్టోబర్ 5 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారాన్ని కోరే విధానాన్ని ప్రజలకు వివరించాలని, ప్రజాప్రతినిధులు, పౌరులు, పౌరసమాజ సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు.

చట్టం అమలులో ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీళ్ల అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. తమ విధులు, బాధ్యతలు, చట్టంలో నిర్దేశించిన గడువు, విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించాలని, సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన అవగాహన పత్రాలు, నోటీసులను స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో ప్రదర్శించాలని సూచించారు.

ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంచడం ద్వారా పాలనపై విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. సమాచారం కోసం వచ్చే పౌరులకు దరఖాస్తు ప్రక్రియపై తగిన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. పారదర్శకత, జవాబుదారీతనాన్ని రోజువారీ విధుల్లో భాగంగా పాటించాలని, ప్రజలకు సమాచారాన్ని చేరువ చేయడంలో ప్రతి అధికారి తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, జిల్లా అధికారులు, పిఐఓ లు, అసిస్టెంట్ పిఐఓలు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో సినీనటి నిధి అగర్వాల్ సందడి జీవీ షాపింగ్ మాల్ 26వ శాఖ ప్రారంభం



**జహీరాబాద్, అక్టోబరు 9 ప్రజాబలం ప్రతినిధి:** సినీనటి నిధి అగర్వాల్ జహీరాబాద్‌లో సందడి చేశారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జీవీ షాపింగ్ మాల్ 26వ శాఖను ఆమె ఘనంగా ప్రారంభించారు. సంప్రదాయ చీరకట్టులో మెరిసిన నటి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా అభిమానులకు అభివాదం చేస్తూ సందడి చేశారు. నిధి అగర్వాల్‌ను చూసేందుకు జహీరాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత తరలివచ్చారు. దీంతో మాల్ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ మంత్రి చంద్రశేఖర్, పలువురు నాయకులు ,మాల్ యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.



**మొదలైన సద్దుల బతుకమ్మ, దసరా పండుగ షాపింగ్ సందడి..**
**శనివారం నుండి పాఠశాలలకు సెలవులు,**
**షాపింగ్ లకు పెరిగిన రద్దీ...**

జమ్మికుంట, కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో సద్దుల బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా షాపింగ్ సందడి నెలకొంది. పండుగల నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లు, మార్కెట్లు, వస్త్ర దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడుతున్నాయి. పండుగలకు అవసరమైన కొత్త దుస్తులు, పూజా సామగ్రి, పూలు, ఇతర వస్తువుల కొనుగోళ్ల కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో దుకాణాలకు తరలివస్తున్నారు.మరోవైపు, శనివారం నుండి పాఠశాలలకు సెలవులు ప్రారంభం కానుండటంతో పిల్లలతో కలిసి కుటుంబ సభ్యులు షాపింగ్‌కు వస్తున్నారు. దీంతో పట్టణంలోని ప్రధాన వ్యాపార ప్రాంతాల్లో సందడి మరింత పెరిగింది. పండుగల కొనుగోళ్లతో వ్యాపారులు కూడా బిజీగా కనిపిస్తున్నారు.సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు ప్రజలు ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పండుగల సందర్భంగా పట్టణంలో కొనుగోళ్ల సందడి మరింత పెరిగే అవకాశం ఉంది.

# సుందర్లాల్ జన్మదిన రోజున 200 మంది స్వాములకు అన్నదానం ఘనంగా బానోత్ సుందర్లాల్ జన్మదిన వేడుక.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 9:**వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బానోతు సుందర్లాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఖమ్మం జిల్లా రఘునాథపురం మండలంలోని ఈర్లపూడి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తల ఆధ్వర్యంలో
ఘనంగా బానోత్
సుందర్లాల్ జన్మదిన వేడుకలు జన్మదిన కేకలు కట్ చేపించి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సుందర్లాల్ స్వామి మాల వేసిన 200 మంది అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.





పలువురు మాట్లాడుతూ సుందర్లాల్ ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సిరి సంపదలతో వర్ధిల్లాలని ఆకర్షించారు. రాజకీయంగా ప్రజలకు సేవ చేసి ప్రజల మనలను పొందుతూ రాజకీయంగా ఎదగాలని వారు కోరారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వాములు అయ్యప్ప స్వామి దీవెనలు మీకు
మీ కుటుంబ సభ్యులకు ఉండాలని వారు దేవుని కోరారు.

అదేవిధంగా:-
మాజీ బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు కార్యక్రమంలో పాల్గొని సుందర్లాలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్,
రవి ప్రకాష్, బాల, శ్రీనివాసరావు, వినయ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

**లక్కీ కిడ్స్ షాపింగ్ మాల్లో**
**పవర్ కట్ తో ఆగిపోయిన లిఫ్ట్**

వికారాబాద్ స్థానిక లక్కీ కిడ్స్ షాపింగ్ మాల్ లో లిఫ్ట్ విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఆగిపోయింది. సుమారు గంట పాటు లిఫ్ట్ లో మహిళలు, చిన్నారులు చిక్కుకుపోయారు. లిఫ్టులో ఇరుక్కుపోయిన బాధితులు లు లోపల నరకయాతన పడుతుంటే కనీసం షాపు యజమానులు పట్టించుకోలేదని షాపు యజమానుల తీరు పై మండిపడ్డారు. నిర్లక్ష్యంగా వివరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాంగ్ చేసారు.

# భక్తి మార్గంలో యువత ముందుకు సాగాలి

## సత్యం శివం సుందరం భజన మండలి ప్రథమ వార్షికోత్సవం వైభవం

**జహీరాబాద్, అక్టోబర్ 9 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో సత్యం శివం సుందరం భజన మండలి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. భక్తి గీతాలు, ఆధ్యాత్మిక సందేశాలతో కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకలకు బర్దిపూర్ దస్తగిరి ఆశ్రమానికి చెందిన సంగీత విద్వాంసుడు నరసింగరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.






ఈ సందర్భంగా భజన మండలి నూతనంగా ఏర్పాటు చేసుకున్న సంగీత పరికరాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నరసింగరావు ఆలపించిన భజన గీతాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. ఆయన ఆలాపనకు భక్తులు మంత్రముగ్ధులయ్యారు. అనంతరం సత్యం శివం సుందరం భజన మండలి సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి**

ఈ సందర్భంగా సంగీత విద్వాంసుడు నరసింగరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని సూచించారు. సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భజనలు, కీర్తనలు మనిషిలో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని పేర్కొన్నారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి పెంచుకుని సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడేందుకు ముందుకు రావాలని అన్నారు.

**యువత ఆధ్వర్యంలో భజన మండలి ఏర్పాటు అభినందనీయం**

యువకులు నూతనంగా సత్యం శివం సుందరం భజన మండలిని ఏర్పాటు చేసుకుని భక్తి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని నరసింగరావు ప్రశంసించారు. యువత ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మిక విలువలను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ భజన మండలి మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తి మార్గంలో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

భజన మండలి ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి గీతాలతో మార్మోగిన వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

# సర్పంచులకు పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ఆదేశం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించాలి

## తెలంగాణ రాష్ట్ర గ్రామీణ పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 09 ములుగు** తెలంగాణ రాష్ట్ర సర్పంచు లందరికీ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాలు జారి చేశారు

పది నుంచి తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ సంబరాలు మొదలవుతున్న తరుణంలో రాష్ట్ర జిల్లా గ్రామీణ ప్రాంతాలలో మహిళా మణులు బతుకమ్మలు చెరువులలో వాగులలో కుంటలలో వేసే కార్యక్రమాన్ని ముందస్తుగా తెలుసుకొని సర్పంచులు ఆ ప్రాంతాన్ని ఎన్ ఆర్ జీఎస్ క్రింద మెట్ల నిర్మాణం ఏర్పాటు చేసుకొని మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్పంచులు బాధ్యత తీసుకోవాలని మంత్రి ఆదేశించారు

అలాగే బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామాలలో పారిశుద్ధం విద్యుత్ రహదారులు తాగునీరు తదితర అంశాలపై దృష్టి సాధించాలని వారిని కోరారు ముందస్తు తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు మంత్రి సీతక్క బతుకమ్మ సంబరాలు తెలియజేశారు ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక గా జరుపుకోవాలని ప్రకృతి ప్రసాదించే పూలను మన ఆడబిడ్డలు



కలిసి జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించాలని సర్పంచులను ప్రతి ఒక్కరిని కోరారు

# బహుజన చైతన్యానికి కాన్షీరామ్ స్ఫూర్తి



**జహీరాబాద్, అక్టోబరు 9 ప్రజా బలం ప్రతినిధి:** బహుజనుల చైతన్యానికి బాటలు వేసిన మహనీయుడు మాన్యవర్ కాన్షీరామ్ అని తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) అధ్యక్షుడు సిద్ధు రావణ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో కాన్షీరామ్ 20వ వర్ధంతి సందర్భంగా భీమ్ ఆర్మీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిద్ధు రావణ్ మాట్లాడుతూ.. సామాజిక మార్పునకు కాన్షీరామ్ స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. అధికారం లేని సమాజానికి ఆత్మగౌరవం, సమానత్వం సాధించడం కష్టసాధ్యమనే రాజకీయ చైతన్య సందేశాన్ని బహుజనుల్లో విస్తరించిన దార్శనికుడని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బహుజన సమాజంలో హక్కులపై అవగాహన పెంపొందించేందుకు ఆయన విశేష కృషి చేశారని తెలిపారు.కాన్షీరామ్ ఆశయాలను సాధించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ధనరాజ్, బాల్రాజ్, విజయ్ కుమార్, రాకేష్ మామయ్య, నరసింహులు ముదిరాజ్, ప్రేమ్ కుమార్, పండరి, రాచన్న, చంద్రయ్య, బలరాం, గోపాల్, గౌతమ్ కృష్ణ, జైపాల్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ ల వద్ద డ్రంక్ అండ్ డ్రై నిర్వహించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్ పీ రామ్నాథ్ కేకన్

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 09** ఎస్పీ ఆఫీస్ ఈరోజు ములుగు ఎస్పీ ఆఫీసులో నెలవారి నేర సమీక్ష సమావేశంలో ఎస్పి స్థానిక ఎస్ఐల కు సూచనలు ఏర్పాటు చేశారు ముఖ్యంగా ఇసుక లారీలతో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని పోలీస్ ముందస్తుగా చర్యలు తీసుకొని లారీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు



కమలాపురం వాజేడు తాడువాయి జవహర్ నగర్ టోల్గేట్ల వద్ద ఇసుక లారీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని ఎవరైనా లారీ డ్రైవర్ మద్యం మత్తులో వాహనాలు నడిపినట్లు తెలిస్తే వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు నిన్న జరిగిన పస్రా తాడ్వాయి మధ్య రోడ్డు ప్రమాదంలో ఇసుక లారీ సిఆర్పిఎఫ్ వ్యాన్ ను డి కొట్టడంతో ఇద్దరు జవానులు మృతి చెందారు మరో కారులో ప్రయాణిస్తున్న ఎంపీడీవో ఉద్యోగులు తీవ్ర గాయాలతో బయటపడ్డారు దీనిని దృష్టిలో ఉంచుకొని ములుగు జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ స్థానిక ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేశారు మండపాక తాడువాయి కమలాపురం జవహర్ నగర్ టోల్గేట్ల వద్ద24 గంటలు పోలీసులు అప్రమత్తంగా ఉండి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి డిఎస్పి సిఐలు పాల్గొన్నారు

# దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలంటూ మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు పలు ఆలయాల నిర్వాహకులు ఆహ్వానాన్ని అందజేశారు

**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) అక్టోబర్ 9** ఈ నెల 11 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలంటూ మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు పలు ఆలయాల నిర్వాహకులు ఆహ్వానాన్ని అందజేశారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో బల్కంపేట ఎల్లమ్మ ఆలయ అధికారులు, పండితులు కలిసి





ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కు ఆహ్వానంతో పాటు ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ సాయిబాబా గౌడ్, చైర్మన్ జూ వినోద్ రెడ్డి, సూపరింటెండెంట్ నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, వనం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా అమీర్ పేట లోని హనుమాన్ దేవాలయం లో నిర్వహించే దేవీ నవరాత్రుల కు హాజరు కావాలంటూ ఆలయ EO జయంతి, చైర్మన్ సత్యనారాయణ యాదవ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**జహీరాబాద్, అక్టోబరు 9 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్‌లోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బిరాదర్ శాంతకుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో తొమ్మిది రోజులపాటు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ప్రకృతిని ఆరాధించడం ప్రత్యేకత అని పేర్కొన్నారు. పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆడిపాడటం తెలంగాణ ఆడపడుచులకు గర్వకారణమని తెలిపారు. ఇలాంటి పండుగల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు శివన్న, సిద్ధన్న, గోపాల్, నర్సింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మజ్జిగ మహేశ్వర్‌తో పాటు అధ్యాపకులు పి. నాగరాజు, చి. కృష్ణచైతన్య, మహేష్, సంగీతలక్ష్మి, సరస్వతి, జ్యోతి, పద్మ, సాయిచాలు, వెంకట్, పి. శివకుమార్, కె. శివకుమార్, పి. జైసింగ్, పి. అనిల్, టి. సంతోష్‌కుమార్, విఠల్, సంతోష్‌రెడ్డి తదితరులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ సమరశంఖం!

**అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు కావాలి**

**పెనుబల్లి, కల్లూరులో బూత్ స్థాయి సన్నాహక సమావేశాలు..**

**పార్టీ నాయకులు, బూత్ ఏజెంట్లకు**

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 9:** రానున్న ఖమ్మం--నల్గొండ--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా పెనుబల్లి మండలం వీఎం బంజర్‌లోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో, కల్లూరులోని వీకేఆర్ కన్వెన్షన్ హాల్‌లో బూత్ స్థాయి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో సండ్ర వెంకట వీరయ్య పాల్గొని పార్టీ నాయకులు, ముఖ్య నేతలు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యతిరేకతతో ఉన్నారని పేర్కొన్నారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు.

ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి

డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఎల్ఐసీ ఉద్యోగులు, వైద్య సిబ్బంది సహా అర్హులైన గ్రాడ్యుయేట్లను వ్యక్తిగతంగా కలిసి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సండ్ర వెంకట వీరయ్య సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో బూత్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అర్హులైన ఓటర్లను గుర్తించాలని అన్నారు.

ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, అర్హత ఉన్న ఏ ఒక్క గ్రాడ్యుయేట్ కూడా ఓటు నమోదు చేసుకోకుండా మిగిలిపోకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇందుకోసం నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, క్షేత్రస్థాయిలో సమష్టి కృషితో ముందుకు సాగాలని ఆయన సూచించారు.

ఈ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ముఖ్య నేతలు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తాతయ్య చివరి చూపునకు వచ్చి.. అనంతలోకాలకు మనవడు!

**గేదెలను తప్పించబోయి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు.. ఐటీ ఉద్యోగి దుర్మరణం**

**బెంగళూరులో ఉద్యోగం.. స్వగ్రామంలో అంత్యక్రియల విషాదం.. కందుకూరులో విషాదఛాయలు**



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 9:** తాతయ్య మృతితో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి మరో పిడుగులాంటి వార్త ఎదురైంది. తాతయ్యను కడసారి చూసేందుకు స్వగ్రామానికి వచ్చిన మనవడు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. రోడ్డుపై అడ్డుగా వచ్చిన గేదెలను తప్పించబోయి కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషాద ఘటన ఖమ్మం జిల్లా వేంసూరు మండలం వెంకటాపురం శివారులో చోటుచేసుకుంది. మృతుడి స్వగ్రామమైన కందుకూరులో విషాదఛాయలు అలుముకున్నాయి.

తాతయ్య అంత్యక్రియలకు వచ్చి..

వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన మందపాటి సంతోష్‌రెడ్డి బెంగళూరులో ఐటీ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈ నెల 2న తాతయ్య మృతిచెందడంతో చివరిచూపు కోసం స్వగ్రామానికి వచ్చాడు. ఈ నెల 15న నిర్వహించనున్న తాతయ్య దశదినకర్మలో పాల్గొన్న అనంతరం తిరిగి బెంగళూరుకు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. కుటుంబ సభ్యులతో కొద్దిరోజులు గడిపి తిరిగి ఉద్యోగంలో చేరాల్సిన యువకుడు అంతలోనే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

గేదెలను తప్పించబోయి ప్రమాదం

సంతోష్‌రెడ్డి కారులో కందుకూరు నుంచి వెంకటాపురం వైపు వెళ్తుండగా మార్గమధ్యంలోని ఓ మూలమలుపు వద్ద రోడ్డుపైకి గేదెలు వచ్చాయి. వాటిని తప్పించేందుకు ప్రయత్నించగా కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. అనంతరం పక్కనే ఉన్న వరి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో సంతోష్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు.

ఒకే కుటుంబంలో తీరని విషాదం

తాతయ్య మరణంతో ఇప్పటికే దుఃఖంలో ఉన్న కుటుంబానికి సంతోష్‌రెడ్డి అకాల మరణం తీరని శోకాన్ని మిగిల్చింది. దశదినకర్మ పూర్తయిన తర్వాత తిరిగి ఉద్యోగానికి వెళ్లి మళ్లీ తమను కలుస్తాడని ఆశించిన కుటుంబ సభ్యులకు అతడి మృతి వార్త పిడుగుపాటులా మారింది. చేతికందిన యువకుడు అర్ధాంతరంగా మృతిచెందడంతో బంధువులు, గ్రామస్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సంతోష్‌రెడ్డి మృతితో కందుకూరు గ్రామంలో విషాదం నెలకొంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కల్పించేందుకు ప్రభుత్వ భూమి పరిశీలన.

**సిద్ధారం, గౌరీగూడెం పేదలకు ఇంటి స్థలాలు అందించే అవకాశాలపై అధికారులతో చర్చించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్..**



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 9:** ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు అందించి, సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, గౌరీగూడెం గ్రామాల్లో ప్రభుత్వ భూములను తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు.

సిద్ధారం రెవెన్యూ పరిధిలోని ఏనుగుట్ట భూమిని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలుగా కేటాయించే అవకాశాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులకు పట్టాలు మంజూరు చేసి, వారు ఇళ్లు నిర్మించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకునే అంశంపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు అందించడం ద్వారా వారి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సహకారం అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాడువాయి కాటాపూర్ రోడ్డు పై ప్రమాదంగా మారిన ఎండిన చెట్లు

## ప్రాణ భయంతో జంకుతున్న వాహనదారు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 09 తాడువాయి** ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని కాటాపూర్ కు వెళ్లే రహదారిపై రోడ్డుకిరువైపుల దట్టమైన అడవితోపాటు ఎండిన చెట్లు ప్రమాదంగా మారాయి దీనితో తాడువాయి నుంచి కాటాపురం బీరెల్లి రంగాపురం గంగారం నుండి మణుగూరుకు వెళ్లే రహదారిపై వాహనదారులు పెద్ద ఎత్తున ప్రయాణాలు జరుగుతున్నాయి దీనితో ఏ క్షణాన ఏమి జరుగుతుందో అని ఆలోచనలో వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు ఫారెస్ట్ అధికారులకు ఇరువైపున ఎండిన భారీ వృక్షాలు కంటికి కనబడిన పట్టించుకోని పరిస్థితి కనబడుతుంది ఒకపక్క టోల్గేట్ల వద్ద ప్రయాణికుల దగ్గర వందల రూపాయలు తీసుకుంటున్న ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని ఆలోచనలో లేని పారస్ అధికారులు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఎండిన వృక్షాలను ఫారెస్ట్ అధికారులు తొలగించాలని ప్రయాణికుల ఆవేదన

### యూనివర్సల్ నోట్ ఐ.ఐ.టి ఫౌండేషన్ హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

కమాన్ పూర్ పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌పూర్ దాస్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రముఖ పాఠశాల అయిన యూనివర్సల్ నోట్ ఐ.ఐ.టి ఫౌండేషన్ హై స్కూల్ లో శుక్రవారం ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల బాలికలు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి తెచ్చారు. బాలికలు వారి సాంస్కృతిక పాటలు, బతుకమ్మ పాటలతో ఆటపాటలతో సందడి చేశారు. చక్కగా అలంకరించిన పెద్ద బతుకమ్మ, త్రిభుజ బతుకమ్మలకు మరియు చిన్న బతుకమ్మలకు కూడా యాజమాన్యం వారు బహుమతులు బహుకరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట మహమ్మద్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అష్ఫాక్ పండుగ ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులను అభినందించారు.

# ష్టారం గ్రామంలో అభివృద్ధి పరవళ్లు!

**పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్..**

**ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం.**









**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 9:** సత్తుపల్లి మండలంలోని కిష్టారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు గ్రామ ప్రజలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

విద్య, మౌలిక వసతులకు ప్రాధాన్యం

కిష్టారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నిర్మించిన ఆడిటోరియాన్ని, పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు చేపట్టిన ఈ నిర్మాణాలు ఉపయోగపడనున్నాయి.అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అంబేద్కర్ నగర్‌లోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను, హనుమాన్ సెంటర్‌లో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. ఈ సదుపాయాలు గ్రామ ప్రజలకు అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల అనంతరం కిష్టారం గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు చేరువ చేయడంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పలువురు ప్రముఖుల హాజరు

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి తహసీల్దార్, ఎంపీడీవో, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దోమ్ ఆనంద్, సింగరేణి ప్రాజెక్టు అధికారి (పీఓ), వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కిష్టారం సర్పంచ్ నరకుళ్ల రాజేశ్వరి అప్పారావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకుడు ఉడతనేని అప్పారావు, నరకుళ్ల రవి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరులో కిడ్నాప్ అయిన విద్యార్థిని కథ సుఖాంతం

విజయవాడ బెంగళూరులోని బన్నేక ఘట్ట నేషనల్ పార్క్ వద్ద ఇంటర్ విద్యార్థిని కిడ్నాప్కు గురైయింది. నిందితుడు ప్రకాశ్ బాలికను అపహరించి విజయవాడకు తరలించినట్లు బెంగళూరు పోలీసులకు సమాచారం అందింది. బెంగళూరు పోలీసుల హెచ్చరికతో విజయవాడ రైల్వే స్టేషన్లో జీఆర్పీ పోలీసులు ముమ్మర తనిఖీలు జరిపారు. ఒకటో ప్లాట్ఫామ్పై బాలికను, నిందితుడు ప్రకాశ్ను గుర్తించి విజయవాడ జీఆర్పీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థినిని సురక్షితంగా రక్షించి బాలల సంరక్షణ హోమ్కు తరలించారు. నిందితుడి అరెస్టు వివరాలను బెంగళూరు పోలీసులకు అందించారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళా మణులు కుటుంబ సమేతంగా బతుకమ్మ తోపాటు

## దసరా పండుగను క్షేమంగా జరుపుకోవాలి

## ములుగు జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 09 ఏటూరు నాగారం ఇసుక లారీ లతో జరుగుతున్న ప్రమాదాలను నివారించాలి పోలీసులు అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ప్రతి మండల కేంద్రంలో చేపట్టాలి

దసరా పండగ వరకు ప్రజలకు పోలీసులు రక్షణ కవచం లాగా వ్యవహరించి ప్రయాణాలు సక్రమంగా జరిగేలా చూడాలి

దసరా వరకు ఇసుక లారీలను నియంత్రించాలినిన్న తాడ్వాయిలో జరిగిన లారీ ప్రమాదంలో మరణించిన సిఆర్పిఎస్ జవాన్ మరణానికి చింతిస్తూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ,సద్దులు, దసరా పండుగలను చాలా వైభవోపేతంగా జరుపుకుంటారూ..

ఈ పండగకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఏ దేశంలో ఉన్న ఏ ప్రాంతంలో ఉన్నా కూడా సొంత ఇంటికి వచ్చి బతుకమ్మ సద్దుల బతుకమ్మ దసరా పండుగలను ను ఎంజాయ్ చేస్తూ ఉంటారు. కనుక పోలీస్ అధికారులు ఇసుక లారీలను కంట్రోల్ చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ప్రతి మండల కేంద్రంలో నిర్వహించాలని, చేపట్టాలని పోలీస్ అధికారులను కోరారు.

అదేవిధంగా ప్రయాణికులకు సాఫీగా ప్రయాణం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా మహిళా మణులందరికీ ఇడ్లీ బతుకమ్మతో పాటు సద్దుల బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ

# 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

### దుర్గమ్మ ఉత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

### నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

పెద్దపల్లి, అక్టోబర్–9, ప్రజాబలం ప్రతినిధి : గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి,స్టేషన్ పనితీరును సమీక్షించారు.




పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని 2 టౌన్ సీఐలు ప్రసాద్ రావు, లింగమూర్తి మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది నుంచి కమిషనర్ గౌరవ వందనం స్వీకరించారు.

స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్,పోలీస్ స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని,రిసెప్షన్ సెంటర్ కి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, వాటిని క్రమపద్ధతిలో నిర్వహించాలని, కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయడంతోపాటు సంబంధిత రికార్డులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు, నేరాల నియంత్రణ చర్యలు, నిరంతర పోలీసు నిఘా, రాత్రి గస్తీ తదితర అంశాలపై సీఐని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

త్వరలో నిర్వహించనున్న దుర్గమ్మ ఉత్సవాలు, ఊరేగింపుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఊరేగింపుల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం డీజేలకు అనుమతి లేదనే విషయాన్ని ఉత్సవ నిర్వాహకులకు ముందుగానే స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓపెన్‌కాస్ట్ గనులు,సింగరేణి బొగ్గు గనులు, పారిశ్రామిక సంస్థల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. ఆయా ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ, సంబంధిత భద్రతా సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. నేరాల నియంత్రణకు రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు.

# 10 అడుగుల కృత్రిమ బతుకమ్మతో సరికొత్త సాంస్కృతిక వైభవాన్ని ఆవిష్కరించిన నలందా విద్యాసంస్థలు

హైదరాబాద్, అక్టోబర్ 9, తెలంగాణ రాష్ట్రపు విశిష్ట పుష్ప పండుగ బతుకమ్మ వేడుకలను నలందా విద్యాసంస్థలు, వెంగళరావు నగర్‌లో నేడు అత్యంత వైభవంగా, ఉత్సాహభరితంగా నిర్వహించాయి. ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా ×10 అడుగుల ఎత్తైన కృత్రిమ బతుకమ్మ× నిలిచి, అందరి దృష్టిని ఆకర్షించింది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు మరింత వైభవాన్ని తీసుకువస్తూ నలందా విద్యాసంస్థలు ఈ భారీ కృత్రిమ బతుకమ్మను ప్రత్యేకంగా ఏర్పాటు చేశాయి. ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో ఈ తరహా కార్యక్రమాన్ని తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు సంస్థ పేర్కొంది. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని వినూత్నంగా, అద్భుతంగా చాటిచెప్పే ఈ ప్రయత్నం ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది. 10 అడుగుల ఎత్తైన బతుకమ్మ వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణతో వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతిపై తమకున్న అభిమానాన్ని విద్యార్థులు ఈ సందర్భంగా చాటుకున్నారు.సంప్రదాయ వేడుకలను సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో నిర్వహిస్తూ విద్యార్థులకు మరపురాని అనుభూతులను అందించాలనే నలందా విద్యాసంస్థల సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. సంప్రదాయం, సృజనాత్మకత, ఆధునిక ఆలోచనలను సమన్వయం చేస్తూ యువత తమ మూలాలను గౌరవించడంతో పాటు భవిష్యత్తు వైపు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేయాలని ఈ కార్యక్రమం సందేశాన్నిచ్చింది. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యం మాట్లాడుతూ, విద్య అంటే కేవలం పాఠ్యాంశాలు, పరీక్షల్లో ప్రతిభ మాత్రమే కాదని, మన సంస్కృతిని కాపాడటం, సృజనాత్మకతను పెంపొందించడం, సమాజాన్ని ఐక్యంగా నిలిపే సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడం కూడా విద్యలో అంతర్భాగమని పేర్కొంది.నాలుగు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తున్న నలందా విద్యాసంస్థలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ విద్యా ప్రమాణాలను, సాంస్కృతిక విలువలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నాయి. ×తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా, నలందా విద్యాసంస్థల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచిన ఈ 10 అడుగుల బతుకమ్మ, మన సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచింది.

# రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే - - ప్రజలు సహకరించాలి



పెద్దపల్లి/గోదావరిఖని, అక్టోబర్–9, ప్రజాబలం ప్రతినిధి: జాతీయ గణాంక కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలో భాగంగా రామగుండం పట్టణంలో సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీను కలిసి సర్వే కరపత్రాలను అందజేసి, సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలపై విశ్వసనీయ గణాంకాల సేకరణే ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎంపిక చేసిన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెలా సందర్శించి, మొబైల్ ట్యాబ్ ద్వారా వివరాలు సేకరిస్తామని తెలిపారు. సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు సర్వే సిబ్బందికి సరైన సమాచారం అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొడిగె స్వప్న ప్రియ భరత్ గౌడ్, వార్డు అధికారి రాజేష్, అసిస్టెంట్ వార్డు అధికారి మహేష్, మెప్మా సిబ్బంది ఆర్‌పీ ధనలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆల్విన్ కాలనీ సర్కిల్ దోమల నివారణ కోసం పైరాత్రిము కెమికల్ అల్ప సైపర్ మేత్రిన్ పిచ్చకారి..





కూకట్పల్లి(ప్రజాబలం) అక్టోబర్ 09: ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని భాగ్యనగర్ వార్డులోని వర్షాకాల నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆదేశాలతో కూకట్పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ నాగేష్ నాయక్ సూచనలతో వార్డు ఏంటమలాజీ సూపర్వైజర్ డి నరసింహులు సిబ్బందితో కలిసి డెంగ్యూ ఫీవర్ వచ్చిన సాయి చరణ్ కాలనీ ఇంటిలోని చుట్టుపక్కల ఇళ్లలోని దోమల నివారణ కోసం పైరాత్రిము కెమికల్ అల్ప సైపర్ మేత్రిన్ కెమికల్ పిచ్చకారి చేయడం జరిగినది సూపర్వైజర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మన ఇంటి పరిసరాలలో ఇంటి లోపట ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు ఎక్కువ రోజులు నీరు నిలువ ఉన్నచోట దోమలు గుడ్లు పెట్టి పెరిగి పెద్దవి అవుతాయి కావున మనము గుడ్డు దశలోనే వాటిని నివారించాలని తెలియజేశారు ఎప్పటికీ అప్పుడు మనము మన ఇంటి పరిసరాలలో ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు ప్రతి నీటి నిలువలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచలని తెలియజేశారు ప్రతి శుక్రవారం మనము ఫ్రైడే డ్రై డే పాటించాలి మనము వారానికి ఒక్కసారైనా నీటి నిల్వలను తనిఖీ చేసుకోవాలని సూచించారు అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇంటింటికి వచ్చే ఎంటమాలజి సిబ్బందికి సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ డ్రైవర్ల పై పోలీసుల పంజా మొదలెట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు




ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 09 మంగపేట ములుగు జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగపేట మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన స్థానిక ఎస్సై టిఎస్ సూరి నిన్న పస్రా తాడ్వాయి మధ్య జరిగిన రోడ్డు యాక్సిడెంట్ లో ఇద్దరు జవాన్లు మృతి చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు దీనిని పోలీసులు సవాలుగా తీసుకొని ఇలాంటి సంఘటనలు మరల పునరావృత్తం కాకుండా జిల్లా ఎస్పీ పోలీసులకు సవాల్ విసిరారు దీనితో స్థానిక ఎస్సైలు 24 గంటలు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని ఉద్దేశంతో లారీ డ్రైవర్ తో పాటు వాహనదారులను కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నారు దీనితో లారీ డ్రైవర్లలో భయాందోళనలు మొదలయ్యాయి ఏ క్షణమైనా డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారిపై కేసులు నమోదు చేస్తూ వారి డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేసే ప్రయత్నంలో పోలీసులు ఉన్నట్టు ఎస్పీ తెలిపారు

### లైఫ్‌స్టైల్ ఫెస్టివ్ కలెక్షన్‌ను ఆవిష్కరించిన పూజా హెగ్డే

హైదరాబాద్‌లో పండుగల సందడి వేళ ప్రముఖ నటి పూజా హెగ్డే లైఫ్‌స్టైల్ ఫెస్టివ్ కలెక్షన్‌ను ఆవిష్కరించారు. బేగంపేటలోని లైఫ్‌స్టైల్ స్టోర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. పండుగల కోసం రూపొందించిన సరికొత్త ఫ్యాషన్ దుస్తులను పరిచయం చేశారు.మరోవైపు బండ్లగూడ జాగీర్‌లోని కిస్మత్‌పుర లీగ్ సిటీ మాల్‌లో లైఫ్‌స్టైల్ తన 10వ స్టోర్‌ను ప్రారంభించింది. సుమారు 31 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో సంప్రదాయ, ఆధునిక దుస్తులతో పాటు పాదరక్షలు, హ్యాండ్‌బ్యాగులు, సౌందర్య ఉత్పత్తులు తదితర ఫ్యాషన్ ఉత్పత్తులను అందుబాటులో ఉంచారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com